
మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్
కార్యక్రమానికి విచ్చేయుచున్న
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
స్వాగతం ..
సుస్వాగతం...
వేగేశన నరేంద్రవర్మ
బాపట్ల శాసన సభ్యులు


మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్
కార్యక్రమానికి విచ్చేయుచున్న
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
స్వాగతం ..
సుస్వాగతం...
సలగల రాజశేఖర్ బాబు
బాపట్ల పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, బాపట్ల జిల్లా

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అత్యున్నత గ్రంథం: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: అనేక మకర గ్రంథాల కంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అత్యున్నత గ్రంథమని అన్ని మతాలు గ్రంథాల కంటే ఉన్నతమైనదని అన్నారు బాపట్ల జిల్లా కలెక్టర్ జెవి మురళి. బాపట్ల పట్టణం పెదనందిపాడు ఫ్లైఓవర్ ప్రాంతంలో అంబేద్కర్ సర్కిల్ నందు ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 68 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ జే వి మురళి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో వెనుకబడినటువంటి సామాజిక వర్గంలో జన్మించే పాఠశాల సదువుల్లో అనేక వివక్షులకు గురై అనేక రుగ్మతలు ఎదుర్కొని అలాంటి పరిస్థితులు సామాన్యుల ప్రజలు అయితే ఓడిపోయే వారిని కానీ ఆయన అన్ని సమస్యలను ఎదుర్కొని వైఎస్సార్ ఆటో వాటన్నిటిని ఎదిరించి తన చదువులు పూర్తి చేసుకోవడమే కాకుండా విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు అధిరోహించి బానిసరిగా ఎంతో బ్రహ్మాండమైన సంపాదన భవిష్యత్తు ఉన్నప్పటికీ వాటన్నిటిని వదలి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, తహసిల్దార్ సలీమా, ఏ ఎం పి ఎస్ అధ్యక్షులు డాక్టర్ చార్వాక, అంబేద్కర్ సేవా సమాజం అధ్యక్షులు దగ్గుమల్లి కిరణ్ కుమార్, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, వి.విజయ్ కుమార్, పల్లం సరోజినీ, హైమావతి జాన్సీ, నజమా, ఇందు, సామ్, బీజేపీ పార్టీ మువ్వల శ్రీనువాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో డ్రగ్స్‌ని రూపుమాపటం మనందరి కర్తవ్యం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ అను అంశం మీద బాపట్ల ప్రొహిబిషన్ , ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ విజయ మాట్లాడుతూ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఎటువంటి పరిస్థితుల్లో కూడా డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు విద్యార్థులు బానిసలు కాకూడదని తెలిపారు. డ్రగ్స్ కు బాగా బానిసలైపోయిన వారికి అవి దొరక్కుంటే వారిలో మరింత విపరీత లక్షణాలు కనిపిస్తాయని వారి భావోద్వేగాల్లో తీవ్రమైన మార్పు వస్తుందని క్రూరమైన భావాలు పెరుగుతాయని అలాంటి పరిస్థితుల్లో కోపాన్ని అదుపు చేసుకోలేక దాడులకు పాల్పడడం వంటి దారుణాలకు పాల్పడతారని ఒక్కోసారి ఏం చేస్తున్నారో తెలియని స్థితిలో ఆత్మహత్యకు కూడా పాల్పడతారని తెలిపారు. ఎక్సైజ్ సూపర్డెంట్ జి. దేవ దత్తు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలను , చట్టపరమైన చర్యలు శిక్షలను , డ్రగ్స్ వ్యసనం నుంచి ఎలా బయటపడాలి తెలిపారు. చివరగా ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో ఉన్న డ్రగ్స్ ను రూపుమాపటం మన అందరి కర్తవ్యం. ప్రతి ఒక్కరు దీనిపై ఆలోచించి మంచి మార్పు తేవడానికి ముందుకు రావాలని తెలిపారు . బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ దొప్పలపాడి రామ్మోహన్ రావు, సెక్రెటరీ మానం నాగేశ్వరరావు,కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ. డి నిరంజన్ బాబు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డాక్టర్ కె రాజేంద్ర , సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగపు అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మహానటి సావిత్రి 88వ జయంతి వేడుకలు



రేపల్లే, మేజర్‌న్యూస్: మహానటి సావిత్రి విద్య పట్ల మక్కువ తో తన సొంత ఖర్చులతో పాఠశాలలను ఏర్పాటు చేసి ఎందరికో ఉన్నత విద్యను అందించడం కోసం ఎంతో కృషి చేశారని గ్రామ సర్పంచ్ వడ్డీ లక్ష్మోజి అన్నారు. శుక్రవారం మహానటి సావిత్రి 88వ జయంతి సందర్భంగా వడ్డి వారి పాలెం లో గల సావిత్రి శివాజీ గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల యందు సావిత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆమె విగ్రహాని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మోజి మాట్లాడుతూ తీర ప్రాంతంలో పాఠశాల లేక విద్యను అభ్యసించడానికి సరైన సదుపాయం లేని సమయంలో పుట్టిన ఊరికి పాఠశాలను ఏర్పాటు చేసి ఎంతగానో గ్రామాభివృద్ధికి సహకరించారని మహానటి సేవలను రానున్న తరాలు కూడా గుర్తుంచుకుంటారని ఆయన తెలిపారు. పాఠశాలకు కోట సుబ్రమణ్యం అమెరికా వారు చేసిన ఆర్థిక సహాయానికి గ్రామ సర్పంచ్ గ్రామ పక్షాన ధన్యవాదాలు తెలియ చేశారు. కార్యక్రమంలో పి ఎం సి చైర్మన్ గాడికోయి. రామకృష్ణ, గ్రామ పెద్దలు వడ్డి.హనుమంతరావు, బస్సు మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ తులం రమణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దివంగతులైన ఆధ్యాత్మికవేత్త తాండవ కృష్ణమూర్తి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ మాటూరు రామారావు తనయుడు తాండవ కృష్ణమూర్తి గురువారం మధ్యాహ్నం గుంటూరులో దివంగతులైనారు. శుక్రవారం వారి ఇంట్లో అంతిమయాత్ర కార్యక్రమాలు జరుగుతున్నాయి.తాండవ కృష్ణమూర్తి అనేక ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ నవకోటి జప యజ్ఞ పూర్ణాహుతి కార్యక్రమాలు కూడా చేశారు.భట్టిప్రోలు మెయిన్ రోడ్డు పక్కనే గ్రంథాలయానికి అతి ఖరీదైన స్థల దానం చేసి గ్రంథాలయ భవన నిర్మాణాన్ని చేపట్టి గ్రంథాలయ అభివృద్ధి కమిటీకి అధ్యక్షులుగా కొనసాగుతూ విద్యార్థుల విజ్ఞానానికి మార్గదర్శిగా రూపొందారు. ఎం ఆర్ ఆర్ ఏవీఎస్ జూనియర్ కాలేజీకి స్థలాన్ని దానం చేసి,ఆ కాలేజీ కరస్పాండెంట్ గా ఆ కాలేజీని అభివృద్ధి పథంలో నడిపించారు. వ్యాపారవేత్తగా రైస్ మిల్లును, బోల్ట్స్అండ్ నట్స్ ఫ్యాక్టరీని స్థాపించి కార్మికులకు ఉపాధి కల్పించారు. ప్రముఖులు,రాజకీయ నాయకులు, అభిమానులు, బంధుమిత్రులు విశేషంగా తరలివచ్చి ఆయన అంత్య క్రియల కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిట్టలవానిపాలెం ఛందోలు గ్రామానికి చెందిన పేద మహిళకు 10 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సిలార్, షేక్ ఇబ్రహీం, బహదూర్ బాష,షేక్ హబీబ్,షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన టిడిపి నాయకులు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం మండల టిడిపి, జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షు లు మల్లా రామకృష్ణ, చెరుకుపల్లి పట్టణ టిడిపి అధ్యక్షు లు నాగుల పున్నారావు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

**వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో ...**



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల నందు అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ముందుగా అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.డాక్టర్ బి రాజ్ కిరణ్ డాక్టర్ కె వి ఎస్ రామిరెడ్డి హేమ కుమార్ డాక్టర్ లావణ్య పద్మ తులసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

**ఫుడ్ సైన్స్ కళాశాలలో ....**



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. సర్దార్ బేగ్, సిబ్బంది, విద్యార్థులు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన వారసత్వాన్ని, సమాజానికి చేసిన సేవలను నివాళులర్పించారు.

## అంబేద్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సమాజాన్ని పట్టిపీడిస్తున్న అంటరానితనం నిర్మూలనకై అహర్నిశలు కృషి చేసి చరితార్థుడైన భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డా. బి.ఆర్. అంబేద్కర్ సమసమాజ నిర్మాణానికై చేసిన సేవ చిరస్మరణీయమని వ్యవసాయ కళాశాల ఇన్‌ఛార్జి అసోసియేట్ డీన్ డా. ఎస్.ఆర్. కోటేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తా - గొర్ల శ్రీనివాసరావు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బాపట్ల రైల్వే స్టేషన్ దగ్గర గల వారి విగ్రహానికి పూలమాల సమర్పించి ఆ మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ఘనమైన నివాళిని సమర్పించిన సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు సహచర నాయకులు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కర్లపాలెం, మేజర్ న్యూస్.బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి తోడ్పడిన వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ సేవా సమాజం మండల అధ్యక్షులు పేరలి ధనుంజయ్ అన్నారు. కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో అంబేద్కర్ సేవా సమాజం ఆధ్వర్యంలో బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరివాడు



రేపల్లే, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ వల్ల నేటి సమాజం ప్రశాంత వాతావరణంలో జీవనం సాగిస్తుందని పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో...**



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ మరియు ఎంపీడీవోలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.వెంకటరమణ,ఈవోపీఆర్డిటి. ఊహరాణి,ఏవో సిహెచ్.జలజ, కార్యాలయ సిబ్బంది, నరేగా,హౌసింగ్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



రేపల్లే, మేజర్‌న్యూస్: దేశంలోని మెజారిటీ వర్గాలైనటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బహుజన వర్గాలకు రాజ్యాంగం ద్వారా సమానత్వాన్ని సాధించడానికి హక్కులను ప్రసాదించిన టువంటి ధన్యజీవి అంబేద్కర్ అని న్యాయవాదులు ప్రజాసంఘాలు నాయకులు కొనియాడారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా న్యాయవాదులు ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఐక్యవేదిక ఆధ్వర్యంలో....**



అద్దంకి, మేజర్‌న్యూస్: ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అద్దంకి బంగ్లా రోడ్ లోని అంబేద్కర్ కాంశ్య విగ్రహం వద్ద అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని ఐక్యవేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాహిత్య విశ్లేషకులు అన్నంనేని వెంకట్రావు మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు అని ఆయన యావత్ భారత పౌరుల కోసం దృఢమైన రాజ్యాంగాన్ని రచించారని అన్నారు.

18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 7 డిసెంబరు 2024 పేజీలు 8

## రైతు సమస్యల పరిష్కారానికే
# రెవెన్యూ సదస్సులు

### పేటేరు రెవెన్యూ సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్





రేపల్లే, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో భూకబ్జాలు రికార్డులు మార్పు రీసర్వే అంటూ కష్టాలు తెచ్చిపెట్టిందని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం రేపల్లె మండలం పేటేరులో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో మంత్రి అనగాని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులకు నేడు రైతులు ప్రజలు తీవ్ర క్షోభ అనుభవిస్తున్నారన్నారు. ఎన్నడూ లేనట్టుగా సృష్టించిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహణ తలపెట్టామని చెప్పారు. మీ భూమి మీ హక్కు నినాదంతో భూములను రక్షణ కల్పించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. ప్రజల ఆస్తుల రక్షణ కల్పించేందుకు ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్ట్ 2024 ప్రవేశపెట్టామన్నారు. రాష్ట్రంలో 67 వేల పైచిలుకు భూవివాదాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో జరిగిన రీసర్వేపై 47 లక్షల ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శిస్తుందని, సంబంధించిన అభ్యంతరాలను భూ యజమానులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి రెవెన్యూ శాఖ స్పెషల్ ఆఫీసర్ శేషగిరి బాబు, రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా అధికారి తేజస్విని, రేపల్లె తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపీడీవో శోభారాణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆర్.విజయ్‌బాబు, గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి, గ్రామ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమంతోనే రాష్ట్రాభివృద్ధి

### రైతు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు
### పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి





పర్చూరు, మేజర్ న్యూస్: రైతులు సంతోషంగా ఉంటేనే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెదేపా బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని నూతలపాడు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన హెచ్‌పి పెట్రోల్ బంకును శుక్రవారం ఆయన ప్రారంభించారు. సభలో ఏలూరి మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతన్నల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతుందన్నారు. రైతుల విషయంలో ఏ చిన్న సమస్య అయినా తక్షణమే బాధ్యతగా పని చేస్తానని తెలియజేశారు.

# బాలినేనితోనే నా ప్రయాణం

### గోలి తిరుపతిరావు వైసిపికి రాజీనామా, జనసేన తీర్థం

ఒంగోలు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా బీసీ సెల్ పదవికి గోలి తిరుపతిరావు రాజీనామా చేసి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఒంగోలులోని సుజాతనగర్‌లోని ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొంతకాలంగా తాను వైసిపి పార్టీ దూరంగా ఉంటున్నానని చెప్పారు. వైసిపి పార్టీలో బీసీలకు అన్ని విధాలుగా అన్యాయం జరిగిందని, ఆ పార్టీలో సామాజిక న్యాయం ఎక్కడా లేదని ఆరోపించారు. కేవలం ఓటు బ్యాంకింగ్ కోసమే వైసిపి బీసీలను అడ్డుపెట్టుకుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. మొదటినుంచి తన ప్రయాణం బాలినేని తోనేనని ఆ ప్రయాణాన్ని చివరి వరకు ఆయనతోనే కొనసాగిస్తానని తెలియజేశారు. త్వరలోనే ప్రకాశం జిల్లా నుంచి జనసేన పార్టీలోకి భారీ వలసలు వుంటాయని అన్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఆశయ సాధనకు, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, కార్పొరేటర్ మలగా రమేష్, ఈశ్వర్, ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్, దొంతుల కిషోర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### 68వ వర్ధంతిలో కలెక్టర్, ఎమ్మెల్యే బీఎన్, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, దళిత సంఘాల నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. డా. బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలులోని హెచ్.సి.ఎం కళాశాల సెంటర్, కలెక్టర్ కార్యాలయం కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్.విజయకుమార్, మేయర్ గంగాడ సుజాత, పలు సంఘాల నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని వారు దేశం కోసం చేసిన సేవలను, త్యాగాలను మనందరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని అభివృద్ధికి కృషిచేయాలన్నారు. రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ ఈ రాజ్యాంగ రచనతో పాటు రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల, వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు నీలం నాగేంద్ర, దాసరి శివాజి, చప్పిడి వెంగళరావు, సుజాన్ మాదిగ, గంటా సుబ్బారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వాతావరణ ప్రేరిత వలసల నివారణకు చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో వాతావరణ ప్రేరిత వలసల నివారణకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలో వాతావరణ సంబంధిత వలసల సమస్యపై పరిశోధన, సర్వే, అధ్యయనం, దాని ప్రభావం, ప్రభావిత ప్రదేశాలు, సమస్యను అడ్డుకొనే చర్యలు, ఖర్చు చేసిన నిధులు, పునరావాస చర్యలు, బాధిత కుటుంబాల పిల్లలకు రెసి రెసిడెన్సియల్ విద్య, అవగాహన పెంపుదల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వివరణ ఇచ్చారు. వలసలనేవి ఆర్థిక, సాంఘిక, రాజకీయ, పర్యావరణ, ఇతర కారకాల వలన సంభవించునని, ఇవి తాత్కాలికం లేక శాశ్వితం, స్వలపకాలికం లేక దీర్ఘకాలికం అనేది స్థానభ్రంశ కారణాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఉపశమనం, కోలుకోవడం, పునరావాసం తదితర చర్యలు 'విపత్తు నిర్వహణ చట్టం 2005' నిబంధనలు, జాతీయ-రాష్ట్రాల విపత్తుల నిర్వహణ అధారిటీల మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం నిర్వహించబడునని తెలిపారు.

## మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం: జెసి



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నివారణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల కట్టడిపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా 'ఈగిల్' వ్యవస్థను కూడా ప్రవేశపెట్టడాన్ని ప్రస్తావించారు. జిల్లా యంత్రాంగం కూడా ప్రభుత్వ ఆలోచనా స్ఫూర్తితో మరింత సమర్థంగా మాదకద్రవ్యాల కట్టడిపై దృష్టిసారించాలని కోరారు. మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, కనిగిరి ఆర్.డి.ఓ కేశవర్ధన్ రెడ్డి, ఒంగోలు ఆర్.డి.ఓ లక్ష్మి ప్రసన్న, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఖాజామొహియుద్దీన్, డి.ఎం.హెచ్.ఓ పద్మజ, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ జమున, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఏడుకొండలు, డి.టి.సి. సుశీల, ఆర్.ఐ.ఓ సైమన్ విక్టర్, జిల్లా ఉప విద్యాధికారి ఏ. చంద్రమౌళీశ్వర్ పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిసిన బాపట్ల ఎంపీ తెన్నేటి



బాపట్ల మేజర్ న్యూస్: కేంద్ర విద్యాశాఖ మంత్రి వర్యులు ధర్మేంద్ర ప్రధాన్ ని మర్యాద పూర్వకంగా కలిసి బాపట్ల పార్లమెంట్ పరిధిలో విద్యార్థుల సౌకర్యార్థం వారికి నాణ్యమైన విద్య అందేవిధంగా జవహర్ నవోదయ విద్య సంస్థ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసిన లోకసభ ప్యానెల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి వీలైనంత త్వరగా క్షేత్రస్థాయిలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి విద్యాసంస్థ ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సీఎం రాకతో విద్యార్థుల్లో ఆనందం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా పేరెంట్స్ , టీచర్స్ మీటింగ్ జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు ఎగిరి గంతేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశిస్తూ చేస్తున్న కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రికి వందనం తెలిపారు విద్యార్థులు. నేడు ఉదయం 10:30 గంటలకు బాపట్ల చేరుకునే సీఎం చంద్రబాబు దశాబ్దాల చరిత్ర కలిగిన పాఠశాల తరగతి గదుల్లో పర్యటించడంతో పాటు విద్యార్థులతో మాట్లాడను న్నారు. తమతో మాట్లాడేందుకు సీఎం స్వయాన మా వద్దకు రావటం చెప్పలేనంత ఆనందంగా ఉందని విద్యార్థులు తమ భావాలను వ్యక్తపరిచారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో వాహనాల దారి మళ్లింపు



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నేడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలో జరగనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు విచ్చేయచున్న నేపథ్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించడం కొరకు, ప్రయాణికులు సులభంగా గమ్యస్థానాలకు చేరే విధంగా స్వల్పంగా ట్రాఫిక్ దారి మళ్లింపు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన జరుగుతున్న కొద్దిసేపు మాత్రమే తాత్కాలికంగా ట్రాఫిక్ మళ్లింపులు జరుగుతాయన్నారు.

## బందోబస్తు ఏర్పాటుపై బ్రీఫింగ్ నిర్వహించిన ఎస్పీ



బాపట్ల మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు నేడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు విచ్చేయనున్న నేపథ్యంలో సుమారు 550 మంది పోలీసులతో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి శుక్రవారం బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర వున్న సూర్యకాళి ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. ఎస్పీ బందోబస్తును గూర్చి మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాల లో అప్రమత్తంగా వ్యవహరిస్తూ సంయమనం పాటిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు.

సమయపాలన పాటిస్తూ నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై ఉండాలన్నారు.

# సైనిక కుటుంబాలను ఆదుకోవాలి: కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్: సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కించుకుని జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారులచే ఏర్పాటు చేయబడిన విరాళాల బాక్స్ లో తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించిన బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ దేశం కోసం దేశ ప్రజల కోసం విపత్కర పరిస్థితుల్లో కూడా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన సైనికుల కుటుంబాలను ఆదుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత కనుక సాయుధ దళాల పతాక దినోత్సవానికి సహకరించి ఎవరికి తోచిన ఆర్థిక సహాయాన్ని వారు స్వచ్ఛందంగా అందించాలి అని తెలియ జేశారు. అనంతరం ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ వీరమరణం పొందిన బాపట్ల జిల్లా రేపల్లె డివిజన్ పల్లెకోన చెందిన గోపరాజు అమ్మ ను దుశ్శలువా తో సన్మానించి కుటుంబాన్ని ఆదుకుంటామని హామి ఇచ్చారు.జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా సాయుధ దళాల పతాక దినోత్సవం గురించి బాపట్ల జిల్లా లోని మాజీ సైనికులు స్థితి గతులు గురించి కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆనందరావు, జడ్ ఎస్ బి సిబ్బంది, బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు తో పాటు జిల్లా లోని వివిధ సంఘాల నాయకులు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన జయప్రదం చేయాలి: ఐజి



బాపట్ల మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నేడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి విచ్చేయనున్న నేపథ్యంలో గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి లు శుక్రవారం భద్రత ఏర్పాట్లను పరిశీలించి పోలీస్ అధికారులకు బ్రీఫింగ్ నిర్వహించి వారు నిర్వహించవలసిన బందోబస్తు విధుల గురించి దిశ నిర్దేశం చేసినారు. గుంటూరు రేంజ్ ఐజీ, జిల్లా ఎస్పీ లు ముఖ్యమంత్రి బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలోకి ప్రవేశించే మార్గం, నిర్మాణంలో ఉన్న నూతన పాఠశాల భవనం పై అంతస్తు, సభ నిర్వహించే ప్రదేశం, పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల తల్లులకు రంగవల్లులు, తండ్రుల కు టగ్గాఫ్ వార్ పోటీలు నిర్వహించే ప్రదేశాలలో తీసుకున్న భద్రత ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసినారు. పోలీస్ అధికారులకు నిర్వహించిన బ్రీఫింగ్ లో ఐజి మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. రోప్ పార్టీ విధులు కీలకమన్నారు. నిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రవేశ ద్వారాల వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి సంబంధిత ప్రభుత్వ అధికారి జారీచేసిన పాస్ (లేదా) ఆహ్వాన పత్రాలు వున్నవారిని మాత్రమే లోపలి అనుమతించాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమకు అప్పగించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చెయ్యాలని ఐజి సూచించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, బందోబస్తు విధులకు హాజరైన డిఎస్పీ లు, సిఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# హెలీప్యాడ్ టు స్కూల్ సీఎం కాన్వాయ్ ట్రైల్‌రన్



బాపట్ల, మేజర్‌న్యూస్: నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు విచ్చేయుచున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెలిప్యాడ్ నుండి మున్సిపల్ ఉన్నత పాఠశాల వరకు సి.యం కాన్వాయి ట్రయిల్ రన్‌ను నిర్వహించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో ముఖ్యమంత్రి సమావేశమయ్యే తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పాల్గొనే వివిధ కార్యక్రమాల వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేసినారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ విధులలో వున్న సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

# పాఠశాలను అభివృద్ధి చేస్తా: బొమ్మిడి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం, మేజర్ న్యూస్: విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపట్ల మొక్కు వచూపాలని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులు మరియు విద్యార్థులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేను గతంలో ఈ పాఠశాలలో చదివి పైకొచ్చానని ఆయన గుర్తు చేశారు. చదువుతూ క్రీడారంగంలో ఆసక్తితో బయటి ప్రాంతాలకు వెళ్లి ఆటలలో పాల్గొని అనేక మార్లు గెలిచి వచిన్న నగదుతో పాఠశాలలో ప్లేగ్రౌండ్ నిర్మించుకున్న సందర్భాలు ఉన్నాయి అన్నారు. నేను పుట్టిన గడ్డ అయినా నిజాంపట్నంలో ఉన్నటువంటి పాఠశాలలో నేనుచదివిన అభిమానంతో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహాయ సహారాలతోవారి సోదరులు శివప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాలకు కావలసిన అన్ని వసతులను రానున్న రోజులలో ఏర్పాటుచేసి నిజాంపట్నం బిడ్డగా రుణం తీర్చుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఒక వారం రోజులు కోచింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ క్రీడాకారులకు 15 వేల రూపాయల స్పోర్ట్స్ కిట్స్ మరియు దుస్తులు బహుకరించిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణకు పాఠశాల తరుపున ఉపాధ్యాయులు రామకృష్ణను అభినందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరసింహమూర్తి నాయుడు, ఖాదర్ బాబు, జిలాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ఎన్డీయే కూటమి లక్ష్యం



రాచర్ల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను పరిష్కారం చేయటమే ఎన్డీయే కూటమి లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. భూ వివాదాలతో, సర్వే సమస్యలతో యజమానులు అల్లాడుతూ సతమతం అవుతున్నారు. వైసీపీ పాలనలో రీ సర్వేలు, భూ వివాదాలు మరింత పెరిగాయి. వాటి పరిష్కారం కోసం రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం గతంలో జరిగిన తప్పిదాలను పరిష్కారం ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి రెవిన్యూ సదస్సులను ప్రారంభించింది. గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల మండలం, ఆకవీడు పంచాయతీలో నిర్వహించిన సదస్సులో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని పంచాయతీలోని ప్రజలు, రైతులు తమ భూ సమస్యలను పరిష్కారం చేయాలని వ్రాత పూర్వకంగా అందచేసిన అర్జీలను పరిశీలించి వాటిని వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన జయప్రదం చేయాలి: విద్యాశాఖ కమిషనర్

బాపట్ల మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విజయరామరాజు, సమగ్ర శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ కలిసి శుక్రవారం పర్యటించారు. హెలిపాడ్ నుంచి కాన్వాయ్, ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమంపై ట్రైల్ రన్ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి హాజరయ్యే సమావేశ వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. పాఠశాలకు చేరుకోగానే విద్యార్థులే సంప్రదాయ దుస్తులతో ఆహ్వానం పలికేలా చూడాలన్నారు. విద్యార్థుల ప్రగతి పత్రాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించే తరగతి గదులను ముఖ్యమంత్రి పరిశీలిస్తారని విజయరామ రాజు తెలిపారు. ఆ తరగతి గదుల వద్దకు ఎన్ సి సి క్యాడెట్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తూ సీఎంను తీసుకుని వెళ్లే కార్యక్రమం ట్రైల్ ను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన జయప్రదం చేయడానికి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించా లన్నారు. అధికారులంతా సమగ్ర ప్రణాళికతో కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## నేడు మండలానికి మంత్రి అనగాని రాక: మల్లాది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల డే సందర్భంగా శని వారం చెరుకు పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు, పూర్వ విద్యార్థులు సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ పాల్గొంటున్నారు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

# అంగన్వాడీలు మెరుగైన సేవలందించాలి: ఎమ్మెల్యే ఏలూరి



చీరాల, మేజర్‌న్యూస్: అంగన్వాడీలు బాలింతలు, గర్భిణీలు చిన్నారులు ఆరోగ్యంగా ఉండేలా మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. శుక్రవారం ఏలూరి క్యాంప్ కార్యా లయంలో 15 మంది వర్కర్లు, ఒక హెల్పర్‌కు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు మెరుగైన విద్య, ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో అంగన్వాడీల బలోపేతానికి కృషి చేస్తుంద న్నారు. పౌష్టికాహారంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుం దన్నారు. గ్రామాలలో మంచి వాతావరణం నెలకొల్పేలా అంగ న్వాడీలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు విస్తృత సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు.

**నియామకపు పత్రాలు అందుకున్న వారు వీరే:**

కేశవరప్పాడుగ్రామం:వలేరు కోటేశ్వరమ్మ (హెల్పర్), సూది వారిపాలెం గ్రామం: మద్దు తులసి(హెల్పర్), గొల్లపాలెం గ్రామం: కేతమాల సునీల( హెల్పర్), చింతలపాలెం గ్రామం:మందల వరలక్ష్మి (హెల్పర్),ఇంకొల్లు గ్రామం(1): నూతల పాటి నాగమణి( హెల్పర్) ఇంకొల్లు గ్రామం(2): చుండూరి కీర్తి(హెల్పర్) కడవకుదురు గ్రామం: తాళ్లూరి అనురాధ(హెల్పర్ ) పర్చూరు గ్రామం: ఎర్రమోతు నాగాంజలి( హెల్పర్), వీరన్నపాలెం గ్రామం : చెల్లి జ్యోతి( హెల్పర్), దేవరపల్లి గ్రామం: చుండూరి రేణుక( హెల్పర్), చిలుకూరి వారిపాలెం గ్రామం: వినుకొండ శ్రీలక్ష్మి( హెల్పర్), మార్టూరు గ్రామం(గడ్డం బజార్): షేక్ నజియా( హెల్పర్), మార్టూరు గ్రామం( అంబేద్కర్ నగరం-2): పల్లెపాగు పుష్పలత( హెల్పర్), నాగరాజు పల్లి గ్రామం( బొమ్మల సెంటర్): చొప్పరపు పూర్ణ మారుతి(హెల్పర్), ద్రోణదుల గ్రామం-2: గవిని అమల( హెల్పర్), చిన్న నందిపాడు గ్రామం : కోత శిరీష( వర్కర్).

# తొలిరోజు 640 అర్జీలు

**జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**



ఒంగోలు, మేజర్‌న్యూస్:జిల్లావ్యాప్తంగా తొలిరోజు అయిన శుక్రవారం నిర్వహించిన 'రెవెన్యూ సదస్సు'లలో 640 అర్జీలు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. వీటిలో ఒంగోలు డివిజన్‌లో 273, కనిగిరిలో 230, మార్కాపురంలో 137 వచ్చాయన్నారు. ఈ మొత్తం అర్జీలు 35 రకాల సమస్యలకు సంబంధించినవని ఆమె చెప్పారు. మొత్తం అర్జీలలో నాలుగింటిని అప్పటికప్పుడే పరిష్కరించామన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ సదస్సులను నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని చీతిరాల కళ్యాణ మండపంలో శుక్రవారం కొమరోలు, గిద్దలూరు మండలాల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు అన్నీ పంచాయతీ లలోని నాయకులు, కార్యకర్తలతో భేటీ అయ్యి గ్రామా ల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యతనిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.. గ్రామంలో ప్రజలతో మమేకం అవుతూ ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమరోలు, గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర పునర్నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కందుల



తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో పేద బలహీన వర్గాల ప్రజ లందరూ దౌర్జన్యాలకు, కక్ష, కార్పన్యాలకు, భూ కబ్జాలకు గురై ఆర్థికంగా రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకపోయిందని అలాంటి రాష్ట్రాన్ని పునర్ని ర్మించడానికి సుదీర్ఘ అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని మార్కా పురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారా యణరెడ్డి పేర్కొన్నారు. తర్లుపాడు మండలంలోని బుడ్డపల్లి గ్రామంలో నంద్యాల కాశయ్య అధ్యక్షతన గ్రామ రెవెన్యూ సదస్సు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జీవిస్తున్న పేద బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయభాస్కరరావు, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, ఈఓఆర్డి సుకుమార్, పంచాయతి రాజ్ జెఈ, అంకమ్మ రావు, వీఆర్వో వై.కాశీ విశ్వేశ్వరరెడ్డి, సెక్రటరీలు, సచివా లయ సిబ్బంది, టిడిపి నాయకులు మోర వెంకటరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి కుందురు కాశిరెడ్డి, కోలగట్ల కాశీశ్వర రెడ్డి, రోశప్ప నాయుడు, నరసింహ, గురవయ్య, నంద్యాల కాశయ్య, శ్రీను, మాలకొండయ్య, కొండలు, ఈర్ల వెంకటే శ్వర్లు, జి.సుబ్బయ్య, కే.పెద్దశ్రీనివాసులు, ఈర్ల వెంక టయ్య, ఈర్ల పెద్దకాశయ్య, అంగిరేకుల బాలకోటయ్య, రాజారపు గురవయ్య, పెసల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.










## బిఆర్ అంబేద్కర్ వర్ధంతి



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని కందులాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సినిమా హాల్ సెంటర్‌లో బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు దళితరత్న కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో నివాళులర్పించడం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వమండల తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో వీరభద్రాచారి, ఎంఈఓ మాల్యాద్రి, ఎంపీపీ తులసమ్మ, కందులాపురం సర్పంచి రజనీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రెటరీ పగడాల పాండు, కలాం, కమిటీ సభ్యులు సుభాష్, సుమన్, డేవిడ్, అబ్రహం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కటికల దానం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన గాదె యువసేన



పిట్టల వాని పాలెం మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండల కేంద్రం మంతెన వారి పాలెం గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన గాదె యువసేన. ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్, డేగల రవి రెడ్డి, గోవతోటి అజయ్, అలవల అశోక్ రెడ్డి, వంశీ, కుంచల కిరణ్ కుమార్ రెడ్డి, నాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ రంగరాజ్‌ను కలసిన బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విజయవాడ రాష్ట్ర టౌన్ ప్లానింగ్ ఆఫీస్ మంగళగిరిలో డైరెక్టర్ వి.రంగరాజ్‌ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అక్రమ కట్టడాలకు ప్లానింగ్ విభాగం అనుమతులు లేకుండా చూడాలని కోరడం జరిగింది. అంతే కాకుండా ప్లానింగ్ పర్మిషన్ ఇచ్చే ముందు పార్కింగ్ ప్లేస్, రోడ్‌ల మీదకు భవనాలు కన్స్ట్రక్షన్ జరిగే విధంగా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా బీజేపీ ఉపా ధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, గిద్దలూరు పట్టణ బీజేపీ యువ నాయకులు కె.కృష్ణ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కొల్లూరు మేజర్ న్యూస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ని కొల్లూరులో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కొల్లూరు సంజీవ్ నగర్ లోని అంబేద్కర్ విగ్ర హానికి సిపిఎం కొల్లూరు మండల కార్యదర్శి వేముల పల్లి వెంకటరామయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# బినామీ పట్టాలు రద్దు చేసి పేదలకు భూమి పంచాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని హాజీపురం గ్రామ పంచాయతీ పరిధిలో స్థానికేతల పేరుతోటి అక్రమంగా పట్టాలు పొంది ఆక్రమించుకున్న అసైన్మెంట్ భూమిలో బినామీ పట్టాలు రద్దుచేసి పేదలకు భూ పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హాజీపురం రెవిన్యూ సదస్సులో ఫిర్యాదు చేసినట్లు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నటువంటి భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు శుక్రవారం హనుమంతునిపాడు మండలం హాజీపురంలో శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీరు మాట్లాడుతూ 54 మంది బినామీ పేర్లతో 211 ఎకరాలకు అక్రమ పట్టాలు పొంది ఈ పట్టాల ద్వారా బ్యాంకుల్లో నగదు సొమ్ము చేసుకుంటున్నారని ప్రభుత్వానికి బ్యాంకులకు భారీగా గండి కొట్టే కార్యక్రమానికి ఆక్రమదారుడు భూస్వాములు ప్రయత్నిస్తున్నారని వెంటనే బినామీ పట్టాలను రద్దు చేసి స్థానిక భూమిలేని పేదలకు పేద రైతులకు వ్యవసాయ కార్మికులకు ఎస్సీ, బీసీ మైనార్టీలకు ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు చొప్పున పంపిణీ చేయాలని వీరు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ బడుగు వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదుపై సమగ్ర సర్వే నిర్వహించి బినామీ లబ్ధిదారులను రద్దుచేసి పేదలకు పంపిణీ చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని స్థానిక ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డికి వెంటనే ఆదేశాలు ఇచ్చారు. రాబోయే కాలంలో పేదలకు భూ పంపిణీ చేపట్టనున్నట్లు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు చెంచయ్య, ఏసేబు తదితరులు పాల్గొన్నారు.

# టార్పాలిన్ పట్టలు పంపిణీ



చీరాల, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య చేతుల మీదుగా సంచార జాతుల వారికి టార్పాలిన్ పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి చీరాల నియోజక వర్గంలోని ప్రజల అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. మరో ఆరు నెలల్లో నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత క్రమంలో చర్యలు చేపడతామని అన్నారు. చీరాలలో ఈపురుపాలెం వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న ఎస్టీలకు టార్పాలిన్ పట్టాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఏరియా కోఆర్డినేటర్ వి.భగవాన్ దాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు ప్రారంభం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ఇందిరా నగర్ నాలుగో లైన్‌లో ఎన్ఆర్ఈజీఎస్ 10 లక్షల నిధుల వ్యయంతో సిమెంట్ రోడ్డుకు తెలుగుదేశం పార్టీమైనారిటీ నాయకులు షేక్ మంజూర్ శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ మేరకు ఇందిరానగర్ వాసులు ప్రజలు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఇదే కాలనీలో నివాసం ఉంటున్నామని ఇప్పటివరకు సిసి రోడ్లు లేవని తెలుగుదేశం ప్రభుత్వంలో గూడూరి ఎరిక్షన్ బాబు ఇచ్చిన మాట ప్రకారం సిమెంట్ రోడ్లు మంజూరైనందుకు సంతోషంగా ఉందన్నారు. ఇందిరానగర్‌లోని నాలుగు రోడ్ల కూడలితో కలుపుతూ 10 లక్షల వ్యయంతో 150 మీటర్ల మేర సిమెంటు రోడ్ల నిర్మాణానికి నేడు ప్రారంభోత్సవం చేసి పనులు చేపట్టినట్లు తెలుగుదేశం పార్టీ మైనారిటీనాయకులుషేక్ మంజూరు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మంజూర్, జిలాని, పూల బాబు, మక్బుల్, కాసిం, జాఫర్, రంగయ్య, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ బిజెపి ఆఫీస్‌లో గిద్దలూరు నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ విజయవాడ సెంట్రల్ ఆఫీసులో రాష్ట్ర సంఘటన ఇంఛార్జి మధుకర్‌ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సమావేశంలో గిద్దలూరు అసెంబ్లీ సభ్యత్వాలు పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించడం జరిగింది. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి తీసుకోవడానికి మధుకర్ పలు సూచనలు చేయడం జరిగింది. అంతే కాకుండా గిద్దలూరు అసెంబ్లీలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారికి తెలియచేయడం జరిగింది. వారు పార్టీ పరంగా పరిష్కారం తప్పకుండా అధిష్టానానికి తెలియపరుస్తామని తెలియచేయడం జరిగింది. కోసం ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, యువ నాయకులు కె.కృష్ణ పాల్గొనడం జరిగింది.

# ముప్పాళ్ళపాడులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు నివాళి



హనుమంతుడిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్లపాడు మాలపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత సింబల్ ఆఫ్ నాలెడ్జ్ పేద ప్రజల ఆశాజ్యోతి మహిళా పక్షపాతి డాక్టర్ భీమారావు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొటికల బాలబాదుర్ల పాల్గొని మాట్లాడుతూ మన దేశానికి రాజ్యాంగాన్ని రచించడం కోసం అహర్నిశలు శ్రమ చేసి బహుత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించారు అయితే మన రాజ్యాంగాన్ని మనమే కాపాడుకోవాల్సిన అవసరం వచ్చింది. ఈ కార్యక్ర మంలో పెరుమాల బాల చెన్నయ్య, దమ్ము చెన్నకేశయ్య, కొటికల చెన్న కృష్ణయ్య, కొటికల బాల వెంకటేశ్వర్లు, కొటికల వెలుగొండయ్య, కొటికల చిన్న బాదుర్ల, పెరుమాళ్ళ బాలచంద్ర, పెరుమాళ్ళ విజయ్ కిరణ్, కొటికల లింగయ్య, దమ్ము నాగరాజు, దమ్ము చెన్నయ్య, దమ్ము బాలయ్య, దమ్ము బాలచంద్రుడు, దారా మాల కొం డయ్య, కొటికల రవి, బడుగు పేరమ్మ తదితరులు పాల్గొని అంబ ేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం

## పోస్టర్స్ ఆవిష్కరణ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం రబీ 2024కు సంబందించిన గోడ పత్రాలను, పోస్టర్స్, కరపత్రాలను ఐసిఐసిఐ ఇన్సూరెన్సు కంపెనీ ప్రతినిధి ద్వారా మండలంలోని 12 రైతు సేవా కేంద్రాలకు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ రబీ 2024లో సాగు చేసిన మినుము, జొన్న, మొక్కజొన్న, వరి, ఎండు మిరప, శెనగ పంటలకు పంటల భీమా పథకం రైతులు సి.ఎస్.సి సెంటర్ నందు నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకోవడానికి ఈ నెల15 అఖరు తేది కాబట్టి పంటలు వేసిన రైతులు తప్పని సరిగా పంటల భీమా చేసుకోవాలని తెలియజేసారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మండల సచివాలయ మాజీ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, వల్లభనేని పవన్ కుమార్, అమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని చీరాలలో భారత రాజ్యంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్దానిక ముక్కోణం పార్క్ సెంటర్ లోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహానికి శాసనసభ్యులు ఏ.ఎం.కొండయ్య యాదవ్ పూలమాలలను వేసి ఘన నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను, మండల టిడిపి అద్యక్షులు గంజిపురుషోత్తం, టిడిపి సినియర్ నాయకులు గుమ్మడి ఏసురత్నం, జనసేన నాయకులు గూడూరి శివరాం ప్రసాద్, బిజెపి నాయకులు అర్వపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 19 అర్జీలు

కొండెపి, మేజర్‌న్యూస్: మండలంలోని వెన్నూరు గ్రామంలో శుక్రవారం జరిగిన రెవిన్యూ సదస్సులో వివిధ సమస్యలపై 19 అర్జీలు వచ్చినట్లు కొండపి తాసిల్దార్ పి.మురళి తెలియజేశారు. ఈ 19 అర్జీలను ఆన్లైన్ చేసి సంబంధిత రైతులకు రసీదులు ఇవ్వడం జరిగిందన్నారు.



## సీనియర్ న్యాయవాది కెఎస్ఎన్‌కు ఘన నివాళి

కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: కందుకూరు బార్ అసోసియేషన్ హాల్లో సీనియర్ న్యాయవాది కురుగంటి సత్యనారాయణ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కురుగంటి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఇన్చార్జ్ ప్రెసిడెంట్ య వి సుబ్బారావు, జనరల్ సెక్రెటరీ శివకుమార్ లతో పాటు సీనియర్ న్యాయవాదులు బచ్చలి మురళీకృష్ణ, సన్నెబోయిన శ్రీనివాసులు,ఎం మల్లిఖార్జున, పెన్నా క్రిష్ణయ్య, హరి కోటేశ్వరరావు, బట్టరసెట్టి సాయిశంకర్, రాఘవేంద్ర, పెట్లూరి మురళి, ప్రసాద్ రెడ్డి, రాజశేఖర్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అంబేడ్కర్‌కు కోటపాటి నివాళి

కందుకూరు, మేజర్‌న్యూస్: భారత రత్న డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ మార్గదర్శకంలో ప్రతి ఒక్కరు నడవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు అన్నారు. అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నట్లుపేర్కొన్నారు. భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారు. దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేడ్కర్ ప్రాతఃస్మరణీయుడు. ఆయన చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలి. ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరు తీసుకోవాలి. అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

## నూతన క్రిస్మస్ గీతం ఆవిష్కరణ



పేర్నమిట్ట, మేజర్‌న్యూస్: గ్రేస్ గాస్పల్ చర్చి సంఘ కాపరి పాటిబండ్ల డానియేల్ రచించిన నూతన క్రిస్మస్ గీతాన్ని ఒంగోలు పులి వెంకటరెడ్డి కాలనీలో ఆవిష్కరించారు. సంగీత దర్శకులు టోనీ ప్రకాష్, క్రైస్తవ ఆధ్యాత్మిక గాయకుడు మేడికొండ రాకేష్‌లు కలసి ఆలపించిన ఈ గీతాన్ని క్రైస్తవ లోకం ఆదరించాలని పాటిబండ్ల డానియల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగులుప్పలపాడు మండల టిడిపి అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్,తేళ్ల సునీల్‌కుమార్, స్వర్ణ కిషోర్ బాబు, గాయకుడు నూకతోటి శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈక్రైస్తవ దృశ్య గీతానికి జి.నరేంద్ర కుమార్ ఎడిటింగ్ సహకారాన్ని అందజేశారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే జిల్లావ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు:కలెక్టర్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: క్షేత్ర స్థాయిలో వున్న భూ సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ఈ రోజు నుండి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం సంత నూతలపాడు నియోజకవర్గం, చీమకుర్తి మండలం, ఇలపావులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు బి.ఎన్. విజయ కుమార్ తో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో వున్న భూ సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు నుండి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక శాసన సభ్యులు బి ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ, భూ సమస్యలన్ని పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, మండల ప్రత్యేక అధికారి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, రెవెన్యూ సదస్సుల ఉద్దేశ్యాన్ని, ఆవశ్యకతను వివరించారు. తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఓ రాఘవేంద్ర, వివిధ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

– లింగంగుంటలో రెవెన్యూ సదస్సులో జేసి గోపాలక్రిష్ణ –



మద్దిపాడు, మేజర్‌న్యూస్: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఇది ఒక మంచి వేదిక అని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని లింగంగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులోజాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువ శాతం అర్జీలు రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయని తెలిపారు. తొలుత జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, డా. బిఆర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని డా. బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి వసుంధర, తహసిల్దార్ సుజన్, వివిధ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డుల సేవలు భేష్: ఎస్పీ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : హోంగార్డుల సేవలు భేష్ అని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కొనియాడారు. 62వ హోంగార్డ్స్ వ్యవస్థాపక దినం సందర్భంగా శుక్రవారం ఒంగోలు పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి, హోంగార్డ్స్ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సమాజసేవలో పోలీసులతో పాటు హోంగార్డులు అహర్నిశలు పనిచేస్తున్నారని, అదేవిధంగా నీతి, నిజాయితీ, అంకితభావంతో పనిచేస్తూ హోంగార్డ్స్ వ్యవస్థకు, పోలీస్ శాఖకు ఇంకా మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించిన జి. హనుమంతరావుకి, జిల్లా ఉత్తమ సేవలు అందచేసిన 14 మంది హోంగార్డ్స్‌కు ప్రశంసా పత్రాలను అందజేశారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ఆర్.టి.సి బస్టాండ్ వరకు హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే అంబేడ్కర్‌కు నిజమైన నివాళి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కులనిర్మూలనా పోరాట సమితి ఆధ్వర్యంలో చీమకుర్తి పోలీసుస్టేషన్ దగ్గరనున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం జరిగింది. రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకట్రావు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించడమంటే రాజ్యాంగంలో పొందుపరచిన స్వేచ్ఛ, సమానత్వం, లౌకిక, సోషలిజం కొనసాగించడం అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్తపు రాఘవ,ప్రజాకళామండలి రాష్ట్ర కార్యదర్శి కోటి, యాదవ రచయితలసంఘం కన్వీనర్ పిన్నిక శ్రీనివాస్, ఎస్సీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బండ్ల డేవిడ్, మాదిగ దండోరా బొక్కా డేవిడ్ రాజు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్, 5వవార్డు కౌన్సిలర్ పాటి బండ్ల గంగయ్య,కె.యన్.పి.యస్ మండల నాయకులు ఆరెకోటి రాంబాబు, జి.పోతురాజు, ఆర్.అంకారావు, డి.నరసింహారావు, పి.శ్రీను, వేమాచినకోటి, వేమా బ్రహ్మయ్య పాటి బండ్ల చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా రహదారి రోడ్డు నిర్మాణ పనులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని రామతీర్థం ప్రాంతంలోని రహదారి నిర్మాణ పనులను శరవేగముగా జరుగుతున్నాయి. శ్రీసాయినాథు కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.1.15కోట్లతో 600 మీటర్ల తారు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. (28-0 నుంచి రాజు పెట్రోల్ బంక్ నుండి వెంగమాంబ స్టోన్ క్రషర్ వరకు) తారు రోడ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. త్వరితగతిన రహదారి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ మేదరమెట్ల శ్రీనివాసరావు తెలిపారు.

## మోటారు బైకులు అపహరించే దొంగ అరెస్టు



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: కందుకూరు అంకమ్మ గుడి సమీపాన మెడికల్ షాపు వద్ద ఉంచిన డీలక్స్ హీరో మోటార్ సైకిల్ అపహరణకు గురైనది అని కందుకూరు పట్టణానికి చెందిన పాశం నవీన్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దొంగను అరెస్టు చేసినట్టు ఎస్సై వి.సాంబశివయ్య తెలిపారు. వచ్చిన సమాచారం మేరకుపొన్నలూరు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన గుంటక మాల్యాద్రిని అతని ఇంటి దగ్గర అరెస్ట్ చేసి అతని వద్ద నుండి సదరు పాశం నవీన్ కు సంబంధించిన మోటార్ బైక్ తో పాటు, కందుకూరు పొన్నలూరు హైదరాబాద్ భీమవరం తదితర ప్రాంతాల్లో దొంగిలించిన మరో ఐదు బైకులను మొత్తం సుమారు రెండున్నర లక్షల రూపాయలు విలువగల ఆరు మోటార్ బైకులు అతని నుండి స్వాధీనం చేసుకున్నామన్నారు. ముద్దాయి గుంటక మాల్యాద్రిని రిమాండ్ నిమిత్తం కందుకూరు కోర్టులో హాజరుపరచడం జరిగిందన్నారు.

# బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి





పొదిలి మేజర్‌న్యూస్: స్థానిక ఏబీయం స్కూల్ కాంపౌండ్ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ వెంకటేశ్వర్లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ జీవిత విశేషాలు గురించి సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, ఎమ్మార్పీఎస్ మరియు ఎంఈఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలో అనంతరం ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి. వేమన నాయకులు, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ తదితరులు పాల్గొన్నారు.

**నేత పాలెంలో...**

భారతరత్న బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ప్రభుత్వ న్యాయవాది ధర్నాసి రామారావు అన్నారు. శుక్రవారం స్థానిక నేత పాలెం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు వడ్డే వేణు, వసంత్, హాజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


జనహృదయనేతకు
జన్మదిన
శుభాకాంక్షలు
అభివృద్ధి ప్రధాత, రైతు బాంధవులు, డైనమిక్ లీడర్,
యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి
శ్రీ గూడూరి ఎరిక్షన్‌బాబు గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
BOSS
శ్రీ గూడూరి ఎరిక్షన్‌బాబు గారు
యర్రగొండపాలెం నియోజకవర్గ
తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి
యర్రగొండపాలెం నియోజకవర్గ
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

## కుచ్చళ్ళపాడులో రెవెన్యూ సదస్సు




వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రెవిన్యూ పరమైన సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న దని,వీటి ద్వారా తమ రెవిన్యూ పరమైన సమస్యలు రైతులు పరిష్కరించుకోవాలని రెవెన్యూ సదస్సులో మండల ప్రత్యేక అధికారి డివి శివప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం మండలంలోని కుచ్చళ్ళపాడు,వెళ్ళబాడు గ్రామాల్లో రెవెన్యూ సదస్సు లు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. తహసిల్దార్ సుశీల మాట్లాడుతూ రైతులు తమ అపరిష్కృత సమస్యలను పరిష్కరించే వేదికలే రెవిన్యూ సదస్సులన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య,పంచాయతీ కార్య దర్శి సాదిక్, రెవెన్యూ కార్యదర్శి శివకుమార్,రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు బీరువాలు, కుర్చీలు అందజేత



కొల్లూరు మేజర్‌న్యూస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా కొల్లూరు మండలం కొల్లూరు జిల్లా పరిషత్ బాలికోనత పాఠశాల నందు మహా పరినిర్వాన్ కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ వి. వి జగదీష్ కుమార్, ఏపీ స్టేట్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పాల్గొన్నారు.

## 'ఆర్‌ఏసిఈ' టెస్టులో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం



అద్దంకి మేజర్ న్యూస్. అద్దంకి పట్టణం నందు గల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు ఈనెల 27వ తేదీన జరిగిన "ఆర్ ఏ సి ఈ" టెస్టులో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం శుక్రవారం జరిగింది. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు అధ్యక్షతన జరిగింది. 50 మార్కులకు నిర్వహించిన ఈ పరీక్షలో రెండవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు ప్రశంస పత్రాలను బహుకరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అంజూమ్, ఇన్చార్జిలు విజయలక్ష్మి, సురేఖ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేశారు.

## సమసమాజ నిర్మాణ దార్శనికుడు బి.ఆర్. అంబేద్కర్: భీమయ్య



అద్దంకి, మేజర్‌న్యూస్: సమసమాజ నిర్మాణ దార్శని కుడు భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ అని మండల ప్రత్యేకాధికారి ఎల్ భీమయ్య అన్నారు. భారత రత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మండలంలోని మణికేశ్వరం గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మండల ప్రత్యేకాధికారి ఎల్ భీమయ్య, తహసీల్దార్ శ్రీ చరణ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీలక్ష్మి, ఆర్ ఐ శంకర్, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుల భూ వివాదాలను పరిష్కరిస్తాం



రేపల్లే మేజర్ న్యూస్: రైతులు భూ వివాదాలతో సతమతమవుతున్నారని వాటిని పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మోర్ల వారి పాలెం పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరి బాబు రైతులు వద్ద నుంచి వినతిపత్రాలను స్వీకరించారు ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. గ్రామ సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మి సోమశేఖర్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు భూములు కలిగిన వారు వివిధ కారణాల ద్వారా నష్టపోవాల్సి వస్తుందని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గుర్తించి గ్రామాలలో రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం చూపడం గర్వించదగిన విషయం అన్నారు. ప్రతి రైతు ఈ రెవిన్యూ సదస్సులను ఉపయోగించుకొని తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని సర్పంచ్ లక్ష్మి సోమశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పంచాయతీ పాలక మండలి సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



అద్దంకి మేజర్ న్యూస్. రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సుల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా అటవీశాఖాధికారి/మండల ప్రత్యేకాధికారి ఎల్ భీమయ్య అన్నారు. మండలంలోని మణికేశ్వరం, కొంగపాడుల్లో జరిగిన గ్రామసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తహసీల్దార్ జీ.శ్రీచరణ్ అధ్యక్షత వహించారు. ప్రత్యేకాధికారి మాట్లాడుతూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూముల సమస్యల పరిష్కారానికి ఇదొక చక్కని వేదికగా ఉందన్నారు. సులభంగా పరిష్కారమయ్యే సమస్యలు కూడా పీటముడిగా మారాయని, వీటిని గ్రామపెద్దల సమక్షంలో సులభంగా పరిష్కరించుకోవ చ్చన్నారు. కాగా గుండ్లకమ్మ జలాశయం ముంపు గ్రామమైన మణికేశ్వరంలో మొత్తం 30 దరఖాస్తులు రాగా అందులో 20 వరకు ముంపు సమస్యలే. నిర్వాసితులమైన తమకు పట్టాలు ఇవ్వకుండా గ్రామనేతలు తమను ఇబ్బంది పెట్టారంటూ అర్జీలు దాఖలు చేశారు. వాటిన్నింటినీ ప్రత్యేక ఉపకలెక్టర్ కార్యాలయానికి పంపిస్తామని తహసీల్దార్ వివరించారు. సబ్రిజిస్ట్రార్ నవకుమార్, దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ శైలేంద్ర కుమార్, వ్యవసాయ శాఖాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ, నాగయ్య, ఐటీడీపీ అధ్యక్షులు కరిముల్లా, గ్రామపెద్దలు పాల్గొన్నారు. కొంగపాడు గ్రామసభలో ఎనిమిది అర్జీలు రాగా వాటిని సత్వరమే పరిష్కరించనున్నట్లు తహసీల్దార్ వెల్లడించారు.

## దోమల రహిత బాపట్లగా సీఎం ప్రకటించాలి: సీపీఐ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దోమలరాహిత బాపట్లగా సీఎం నేడు జరిగే పేరెంట్స్ మీటింగ్ లో ప్రకటించాలి డిమాండ్ చేశారు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ. బాపట్ల ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో డివైడర్లపై మొక్కలు నాటే కార్యక్రమం ఒకటే చేస్తున్నారని బాపట్ల పట్టణంలో 19 లోతట్టు ప్రాంతాలు ఉన్నాయని వానలు పడి నీరు పోయే దారి లేక ఆశపట్టి నీరు చేరి విషపురుగులు దోమల బెదడా ఇలా అనేక రకాలుగా ఇబ్బందులు గురవుతున్నారని దోమలు ప్రజల్ని పీల్చి పిప్పి చేస్తున్నాయి సరైన వైద్య సౌకర్యాలు ప్రజలకు అందించట్లేదని ఉన్న పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వ కార్యాలయానికి అధికారులు ఇళ్ళకి పరిశుద్ధ పనులకు నియమిస్తున్నారని వార్డుల్లో శుభ్రం చేసే తిరిగి వారికి ఉండదని కార్మికుల సంఖ్యను పెంచాలని చంద్రబాబు నాయుడు బాపట్ల వస్తున్న సందర్భంగా విముక్తి బాపట్లగా ప్రకటించాలి డిమాండ్ చేశారు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ. ఈ కార్యక్రమంలో బి కే ఎన్ యు జిల్లా కార్యదర్శి జెల్ది బాగ్య శ్రీధర్, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మక్కా రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన మాజీ సైనికులు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ రూపకర్త, భారత రత్న, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బాపట్ల జిల్లా మాజీ సైనికులతో కలిసి రైల్వే స్టేషన్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశి వరావు. అనంతరం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లా డుతూ అంబేద్కర్ లాంటి ప్రపంచ మేధావి భారతీయుడు కావటం భారతీయులు అందరికీ గర్వ కారణం అని కొనియా డారు. కార్యక్రమంలో బాపట్ల అసో సియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేష గిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, నిజాముద్దీన్, డి వెంకటేశ్వర్లు, రుఖమదర రావు, పసుపులేటి ప్రసాద్, కే ఆంజనేయులు, రాయి పూడి శ్రీనివాసరావు, బొడ్డు రమేష్, సత్యానందం, వెంకట కృష్ణా రెడ్డి, పి రాధాకృష్ణ మూర్తి, కే రాజేష్ మొదలగు మాజీ సైనికులు పాల్గొ న్నారు.

## మగ ఆరోగ్య కార్యకర్తలను తొలగించకుండా ఉద్యోగ భద్రత కల్పించాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: వైద్య ఆరోగ్యశాఖ యందు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 2001, 2002లో జి.ఓ నెం.217 ద్వారా, జి.ఓ.నెంబర్ 459 ద్వారా, 273, 1207 జిఓల ద్వారా వివిధ సంవత్సరాలలో జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా నియమించారు. వీరు దాదాపు 1500 వందలు వరకు వున్నారు ,20 సంవత్చరములనుండి ఉద్యోగ బాధ్యతల్లో వున్నారు. ఏనాటికైనా రెగ్యులర్ అవుతాము అన్న ఆశతో అర కొర వేతనాలతో అవికూడా సకాలంలో రాకపోయినా ఇంతకాలం ఉద్యోగాలు చేసుకుంటు వస్తున్నారు, కానీ ఇటీవల తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు మగ ఆరోగ్య కార్య కర్తల ను తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ చర్యల వలన 20 సంవత్సరాల నుండి ఉద్యోగాలు చేసుకుంటున్న వారి ఉద్యోగాలు పోయి వారి కుటుంబాలు రోడ్డున పడతాయి. వీరంతా కొవిడ్ సమయంలో కూడా ఉన్నత సేవలు అందించారు. వీరిని తొలగించకుండా ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి, వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు వారు తగు చర్యలు తీసుకోవాలని యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎం ప్లాయీస్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జె.వెం కటేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.భరత్ భూషణ్‌లు ప్రభుత్వాన్ని కోరారు.

## రోటరీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



అద్దంకి, మేజర్‌న్యూస్: భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అద్దంకి బంగ్లా రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగం రచన చేసి,అందరికీ సమాన హక్కులు కల్పించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు సందిరెడ్డి శ్రీనివాసరావు, జ్యోతి చంద్రమౌళి, కొల్లా భూమేశ్వరి, తాళ్లూరి బాబురావు, తమ్మన శ్రీనివాసరావు, అలహరి ప్రసాద్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు కార్లు ఢీ ఇరువురికి గాయాలు



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: మండలంలోని జంపని గ్రామంలో శుక్రవారం ఉదయం రావులమ్మ చెరువు మలుపులో రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఓవ్యక్తి గాయపడ్డాడు.సేకరించిన వివరాల ప్రకారం ఉదయం 9:30 గంటల సమయంలో కారును జువ్వలపాలెం నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తెనాలి వైపు నుంచి వైద్యుడు తన కారులో వస్తున్నాడు. ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో కారులో ఉన్న ఎయిర్ బెలూన్ ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పినట్టు అయింది. అయితే మరో కారులో ఉన్న వ్యక్తికి గాయాలు కాగా వైద్యశాలకు తరలించారు.దీనిపై వేమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియ వచ్చింది.

## శ్రీ చైతన్య పాఠశాలలో కంటి వైద్య శిబిరం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని బంగ్లారోడ్ నందు గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు రెండు రోజుల పాటు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఒంగోలుకు చెందిన మోడరన్ కంటి వైద్యశాల వైద్యు బృందం పాల్గొని పాఠశాలలోని 1290 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 224 మంది విద్యార్థులకు కంటి సమస్యలను గుర్తించినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రవీంద్రబాబు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అంజూమ్, డీన్ కోటయ్య, సి. బ్యాచ్ ఇన్చార్జ్ గిరిబాబు, ఎ.ఓ.నారాయణస్వామి పాల్గొన్నారు.

## అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకల్లో భాగంగా సంతనూతలపాడులోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహం, చిత్రపటాలకు సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకణాల గోపి, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రావులపల్లి సురేష్ బాబు, సంతనూతలపాడు టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి టి.నరసింహారావు, బాబు, టిడిపి నాయకులు కరిచేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ తప్పెట డేవిడ్ అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ కాలనీ వాసులు, ప్రజా సంఘాలు పాల్గొనడం జరిగింది.

## ఉపాధ్యాయులు - తల్లిదండ్రుల సమావేశానికి ఆహ్వానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న దోర్నాల గ్రామంలోని ఎంపీ.యు.పీ పాఠశాలలో నేడు జరగబోయే తల్లిదండ్రుల మీటింగ్‌కు తప్పకుండా ఆహ్వాన పత్రికలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసులు శుక్రవారం ఆహ్వాన పత్రికలను అందజేశారు. మీటింగులో పాల్గొనే విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, తాడు లాగడం వంటి ఆటలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, పుర ప్రముఖులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

## రెవెన్యూ సభలను వినియోగించుకోవాలి



బల్లికురవ, మేజర్‌న్యూస్: రైతులు తమ భూ సమస్యలపై గ్రామ రెవెన్యూ సభలను తప్పక వినియోగించుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ రవిబాబు అన్నారు. మండలంలోని కొప్పెరపాలెం గ్రామ పంచాయతీ వద్ద డిప్యూటీ తాహసిల్దార్ రవిబాబు ఆధ్వర్యంలో సిబ్బందితో గ్రామ రెవెన్యూ సభ శుక్రవారం నిర్వహించారు. ఇందులో రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులు దరఖాస్తుల రూపంలో అందజేశారు. దరఖాస్తులను పరిశీలించి భూ సమస్యలను పరిష్కరిస్తామని రవిబాబు తెలిపారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచిన ప్రథముడు జగన్: కోన



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: రాజకీయాలకు అతీతంగా మనం ప్రమాణాలు చేసి వచ్చాం ప్రజల పట్ల కుల మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా మనపై విశ్వాసం ఉంచి ఒకసారి అధికారం ఇచ్చారు ఆ అధికారాన్ని ఎలా ఉపయోగించాలి అని చూపించిన జగన్మోహన్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తారని అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచిన ప్రథముడు జగన్ అని వెల్లడించారు కోన రఘుపతి. బాపట్ల పట్టణం రైల్వే స్టేషన్ ముందర పట్టణ అభివృద్ధిలో భాగంగా మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి స్థాన చలనం చేసి పునః నిర్మించిన అంబేద్కర్ విగ్రహం వద్ద బాపట్ల వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొని పూలదండలతో మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కోన మాట్లాడుతూ సామాన్యుడికి వ్యవస్థల నుండి రక్షణ కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టారని రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని కొనసాగిస్తామని ఆయన ఆశయాలను నడుస్తామని ప్రతి ఒక్కరూ నడవాలని ఈరోజు ఈ సందర్భం తెలియజేస్తుందని అన్నారు. గడిచిన ప్రభుత్వం 2019 నుండి 2024 వరకు రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ నాయకుడిగా కాకుండా ఒక సంఘసంస్కర్తగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలను వంట పట్టించుకున్న వాడిలా మాటల్లో కాదు చేతల్లో చేసి చూపాడు అని. రాజ్యాంగం ఏర్పడినాక ఎంతో మంది ముఖ్యమంత్రిని చూశాం నాయకులను చూశాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి ఇనగలూరి మాల్యాద్రి, పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్, మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, బాపట్ల నియోజకవర్గంలోని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీలు, పంచాయితీ వార్డు సభ్యులు, బాపట్ల పట్టణ వైఎస్ఆర్ పార్టీ మాజీ కౌన్సిలర్ లు రాష్ట్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కళాఉత్సవ్ విజేతలకు బహుమతులు ప్రదానం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు జిల్లా విద్యా శిక్షణ సంస్థ నందు గత రెండు రోజులుగా జరిగిన కళా ఉత్సవ్ పోటీల్లో విజేతలకు శుక్రవారం సాయంత్రం డైట్ ప్రిన్సిపాల్ సోమా సుబ్బారావు బహుమతులు పంపిణీ చేశారు. 2024- 25 సంవత్సరానికి సంబంధించి మైనంపాడు డైట్ నందు ఈనెల 5, 6 తేదీల్లో జిల్లాస్థాయి కళా ఉత్సవ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన కందుకూర్ బిఆర్ అక్బర్డ్ విద్యార్థి ఎన్.లాస్య శ్రీ గాత్ర సంగీతంలో ప్రథమ స్థానంలో నిలిచారు. సంతనూతలపాడు మండలం చిలకపాడు హైస్కూల్ విద్యార్థి పి.హనీ వాద్య సంగీతంలో ముందంజలో నిలిచారు. ఎర్రబాలెం హైస్కూల్ విద్యార్థిని పి.పావని నాట్యంలో ప్రథమ స్థానంలో నిలిచారు. సంతనూతలపాడు హైస్కూల్ విద్యార్థిని కె.రిషిత నాటిక కళ లో ప్రథమ స్థానంలో నిలిచారు. సంతనూతలపాడు హైస్కూల్ విద్యార్థిని జి.జాహ్నవి దృశ్య కళల్లో ముందంజలో నిలిచారు. హైస్కూల్ విద్యార్థిని కే.నవదుర్గ సాంప్రదాయ కథల పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్స్‌ను డైట్ ప్రిన్సిపాల్ సుబ్బారావు పంపిణీ చేశారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



పామూరు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టిడిపి కూటమి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి రామారావు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, షేక్ గౌస్ బాషా, ఆకుపాటి వెంకటేష్, యిర్రి కోటిరెడ్డి, బద్దిపూడి మార్కు, దేవరపు మాల్యాద్రి, ఉప్పలపాటి హరిబాబు, మండ్లా రమణయ్య, డివి మనోహర్, సేసం మోషే, సాంబయ్య, రాగూర్, వాయినేని రాఘవ, పిడుగు శ్రీను, బత్తుల సత్యం తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# పంటలలో సస్యరక్షణ చర్యలు పాటించండి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు తాము వేసిన పంటలలో చీడపీడలు ఆశించినట్లయితే సస్య రక్షణ చర్యలు పాటించాలని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో శుక్రవారం పంట పొలాలను వారు పరిశీలించారు. జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) కార్యక్రమంలో భాగంగా పలు రకాల పంటలను పరిశీలించి కలుపు ఎక్కువగా ఉండకుండా ఎప్పటికప్పుడు తీసివేయాలని అవగాహన కల్పించారు. వయ్యారి భామ కలుపు నివారణకు సస్యరక్షణ చర్యల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. కలుపు వలన జరిగే నష్టాలను రైతులకు వివరించి తీసుకోవాల్సిన చర్యల పట్ల వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే విజయ ప్రకాష్, రావేప్ ఇంచార్జ్ పి.భరత్ చంద్ర విద్యార్థులు గోపికృష్ణ, భాను, లాహిత్, అనంత్, లక్ష్మణ్, జస్వంత్, కౌశిక్, జానీ, నిఖిల్, ఆదిత్య, జగదీష్, అజయ్, అభిషేక్, హర్షవర్ధన్, మణికంఠ, శివ కళ్యాణ్, కేశవ, కార్తీక్, సంతోష్, బాలకృష్ణ, అజిత్, ఆకాష్, సీతం, పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ కమిటీ సమావేశాల ఏర్పాట్లు పూర్తి: ఎంఇఓ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతిష్టాత్మకంగా శనివారం జరగనున్న మెగా పేరెంట్స్ కమిటీ సమావేశాలకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి ఆర్.కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఓ మండలంలోని పలు పాఠశాలలు సందర్శించి సమావేశ నిర్వాహణపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రుల సమావేశానికి నిధులు మంజూరు చేసినట్లు విద్యార్థులకు సంబంధించి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులలో విద్యార్థులకు వచ్చిన మార్కులు, అకడమిక్ ప్రగతి, విద్యార్థుల ఆరోగ్యం ఇతర వివరాలు ప్రోగ్రెస్ కార్డులలో నమోదు చేసినట్లు శనివారం సమావేశంలో తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందజేస్తామని ప్రతివిద్యార్థి తల్లిదండ్రులు సమావేశానికి వచ్చేలా చూడాలని వివరాలను ఫొటోలతో నమోదు చేయాలని మెగా తల్లిదండ్రుల సమావేశాలు విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించినట్లు ఎంఇఓ కొండారెడ్డి తెలిపారు.

## రెవెన్యూ సదస్సుకు 11 అర్జీలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. నోడల్ ఆఫీసర్ కె.గౌస్ బాషా తాసిల్దార్ కిన్నెర శాంతి, డిప్యూటీ తాసిల్దార్ ఆర్.సాలమ్మ, మండల సర్వే వై.సురేష్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి, విలేజ్ సర్వేయర్, సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొని రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగుంట్ల గ్రామం నుండి 11 అర్జీలు భూ సమస్యపై రావడం జరిగింది.

## తొలి గ్రామ సభకు 26 అర్జీలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామగోపాలపురంలో శుక్రవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు ఈ గ్రామ సభకు స్థానిక తాసిల్దారు సువర్ణ అధ్యక్షత వహించారు. ఆ గ్రామంలోని భూ సమస్యలపై 26 మంది అర్జీలు దాఖలు చేశారు. మోటివేషన్ కోసము భూ బదలాయింపు కోసం క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం వివిధ సమస్యలపై అర్జీలు దాఖలు చేసినట్టు తాసిల్దార్ సువర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ టిడిపి నాయకులు బొబ్బ రమణారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంద్రభూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆ గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యాంగం అందరికీ సమానమే



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని మారెళ్లలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన సిపిఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలైన సమానత్వం కులం మతం సర్వ మానవాళికి సమానమే అని అంబేద్కర్ రాస్తే ఈరోజు మతోన్మాదులు ఆర్ఎస్ఎస్ గిరిజనులు, దళితులు బీసీ కులాలపై ఆధిపత్యం చలాయిస్తున్నా యని నేటికీ కుల వివక్ష తాండవం చేస్తుందని పరువుహత్యల పేరుతో ప్రేమికుల చంపేస్తున్నారని పేదలకు అనుకూలమైన రాజ్యాంగ సమీక్షించాలని పదేపదే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీను, వీరాంజనేయులు, శేషారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు ఆదర్శం అంబేద్కర్

**- గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: భావితరాలకు ఆదర్శం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి గొట్టిపాటి లక్ష్మి ఘన నివాళి అర్పించారు. బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడు. ఆయన చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలి. ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ తీసుకోవాలి. అదే ఆయనకు మనమిచ్చే నిజమైన ఘన నివాళి అని గొట్టిపాటి లక్ష్మి అన్నారు.

## అంబేద్కర్ జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక ఉన్నత ప్రభుత్వ పాఠశాల నందు శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని రిపబ్లిక్ న్ సొసైటీ ఫౌండేషన్, కావలి జవహర్ భారతి కళాశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి సయ్యద్ రోహి, శాతవాహన విద్యార్థిని3116, వెంకట లికిత 216, నాగ సువర్షిని 116, ద్వితీయ తృతీయ బహుమతులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తులసి ప్రభ ఒంగోలు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ రవి, నిరంజన్, ఆర్ ఎస్ ఎఫ్ సభ్యులు రవికాంత్, ఎన్ సుదీర్, జి వెంకటేశ్వర్లు, బి, రాఘవేంద్రరావు, హరిబాబు, సునీల్, హనోక్, కిరణ్, పాఠశాల పిడి, అరుణ పాల్గొన్నారు.

## బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వెలిగండ్ల మండలంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి దళిత ప్రజా సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కో ఇంచార్జ్ జేపీ రాజు మాదిగ, వెలిగండ్ల మండల అధ్యక్షులు కుమ్మరికుంట రాజు మాదిగ, మండల ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు పల్లెపోగు యోహాన్ మాదిగ, పల్లెపోగు యోహాన్ మాదిగ, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యద్దనపూడి సాల్మన్, టిడిపి నాయకులు బండి శ్రీను, రాజు, కుమ్మరికుంట డేవిడ్, తాతపూడి నాని, జుటికే సుధా మాదిగ, స్టూడియో మనోహర్, మేడబోయిన గురవయ్య, బాలయ్య, జుటికే ఏసేపు, చెన్నకేశవులు, పల్లెపోగు పెద్దయ్య, తగరం గుండయ్య, గోన జీవయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వాములకు భోజన వితరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని పామూరు వెళ్లేరహదారిలోని అయ్యప్పస్వామి దేవస్థానం నందు అయ్యప్ప, శివ, గోవిందా, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు శుక్రవారం మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మారెళ్లకృష్ణ దీప్తి దంపతులు యన్.రవితేజ పుట్టినరోజు సందర్భంగా భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి పీఠం స్వాములు బిక్షదాతల కుటుంబసభ్యుడు యన్.రవితేజను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి భిక్షదాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్షదాతలు, మాలధారణ స్వాములు, స్థానికులు పలువురు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులకు సంభందించి భూసమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ సదస్సుల మండల ప్రత్యేక అధికారి, కందుల ఓబులురెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ సునీల్ కుమార్, తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెదగోగులపల్లెలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ పరిధిలో రైతుల భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ రైతులకు ప్రజలకు సంభందించి భూసమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం మీభూమి మీహక్కుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా రైతులు తమ భూములకు సరైన పత్రాలు అందజేయాలని సక్రమంగా ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సునీల్ కుమార్, తహశీల్దార్ మంజునాథరెడ్డి, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, మాజీ సర్పంచ్ పునుగుపాటి రవికుమార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో జిట్టా జన్మదిన వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సభ్యుడు జిట్టా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు సందర్భంగా స్కూల్లోని విద్యార్థులకు పుస్తకాలు పాడ్లు, కేకులు, స్వీట్లు పంపిణీ చేయడం స్కూల్ కి నేమ్ బోర్డు, కూలింగ్ క్యాన్, కుర్చీలు వితరణ చేయడం స్ఫూర్తిదాయకం అన్నారు ఉప్పరపాలెం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పురం సాంబశివరావు.బాపట్ల ఉప్పరపాలెం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ లో జిట్టా శ్రీనివాసరావు జన్మదినోత్సవం సందర్భంగా స్కూల్లోని విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, రోటరీ సభ్యులు సమక్షంలో జిట్టా శ్రీనివాసరావు జన్మదినోత్సవ కేకును కట్ చేసి, శాలువా, గజమాల, బొకేలతో ఘనంగా సన్మానించడం, విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్, కేకు, బుక్స్, ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది. రోటరీ అధ్యక్షులు కోళ్ళపూడి ఉపేంద్ర గుప్త మాట్లాడుతూ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులు మధ్య మా రోటరీ సభ్యులు జిట్టా శ్రీనివాసరావు పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో సంతోషదాయకం అని అన్నారు. జిట్టా శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను గతంలో ఎన్నో పుట్టిన రోజులు జరుపుకున్నాను కానీ ఈరోజు ఈ విద్యార్థిని విద్యార్థుల మధ్య నా పుట్టినరోజు కేక్ కటింగ్ చేసుకోవడం నా జీవితంలో మరపురాని రోజుగా ఉంటుందని మీ స్కూల్ కి ఎప్పుడు ఏ అవసరమైన నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా శ్రీనివాసరావు తెలిపారు. సీనియర్ రోటరీ సభ్యులు బుర్లె రామ సుబ్బారావు, ఇ.హరిబాబు, జె వి కృష్ణారావు, శంకర్ శెట్టి రమేష్ బాబు, డాక్టర్ రావూరి వీర రాఘవయ్య, డాక్టర్ జాగర్లమూడి లక్ష్మి, పువ్వాడ సత్యనారాయణ, ఎన్జీవోస్ కార్యదర్శి పానకాల రాయుడు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారమే ధ్యేయం



కొమరోలు, మేజర్‌న్యూస్: గ్రామస్థాయిలో రెవిన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం వినూత్నంగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు శుక్రవారం అల్లినగరంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటుచేసి ఆ గ్రామంలో ఉన్న ప్రతి లబ్ధిదారునికి ప్రతి భూ యజమానికి వారికున్న సమస్యలకోసం మండల తాసిల్దార్ కార్యాలయం వరకు రాకుండా, అక్కడనే అర్జీలు పెట్టుకుని వారికున్న అనుమానాలను నివృత్తి చేసుకునే దానికి సంబంధిత గ్రామ రెవెన్యూ రికార్డులతో సహా మొత్తం సిబ్బంది సదస్సు ద్వారా ప్రజలకు సేవలు అందించే దిశగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని తెలియజేశారు. కావున రెవెన్యూ సదస్సులు ఏర్పాటుచేసిన గ్రామాలలోని ప్రజలు తమకున్న సమస్యలను వారి ఆధారిత పత్రాలతో, అర్జీలు రూపంలో తమకు తెలియజేసినట్లయితే ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించి సేవలందిస్తామని తెలియజేశారు. అలాగే అల్లినగరం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో నాలుగు గ్రామాల నుంచి మొత్తం 140కి పైగా అర్జీలు తమ దృష్టికి వచ్చాయని వీటిలో ఎక్కువగా డీకేటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బంగారు రత్నాలు, ఎంపీటీసీ వెంకటరమణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు సంజీవరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, మండల సర్వేయర్ సిలార్ ఖాన్, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద భీమారావు పుట్టినరోజు వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: ఒంగోలు బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏరువారిపల్లి గ్రామ సర్పంచ్ దమ్ము వెంకటయ్య కుమారుడు దమ్ము భాను ప్రకాష్ భీమారావు 4వ పుట్టినరోజు వేడుకను దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అంబేద్కర్ ధర్మ పోరాట సమితి కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ భీమారావు అంబేద్కర్ పరమ వధించిన రోజున దమ్ము వెంకటయ్య కుమారుడు జన్మించడం శుభదినం అని వెంకటయ్య కుమారునికి భాను ప్రకాష్ భీమారావు అని పేరు పెట్టడం చాలా ఆనందకర విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ యరజాల బాల నారాయణ, కలవకూరు శాంతరాజు, మురహరి నరసయ్య, పందిటి మోహన్, టిఐ ప్రతాప్, చీమలదిన్నే యంగయ్య, కూడలి దశరథ, కోటపాటి రమణ, దమ్ము శ్రీనివాసులు, కలుకూరి వెలుగొండయ్య, పందిటి చిన్న కొండయ్య, చెరుకూరి చిన్న కాశయ్య, బొట్టు శీను, దార కొండయ్య, మురహరి వెంకటేశ్వర్లు, పలుకూరి భాస్కర్, బడుగు జనార్ధన్, గడ్డం తిరపతయ్య, జొన్నలగడ్డ ధర్మేందర్, బొగ్గవరపు నారాయణ, పాపాబత్తిని ఏడుకొండలు, టైలర్ నారాయణ బాబు, వాసు, జన మాల సుభాష్, గండూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా రవి నాయక్ బాధ్యతలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల తహశీల్దార్‌గా యమ్.రవి నాయక్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. రవి నాయక్ సెక్రెటరీ నుంచి సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తూ ప్రమోషన్‌పై తాహశీల్దార్‌గా ఇక్కడికి వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివద్ధిలో నడిపిస్తానన్నారు. అనంతరం విఆర్‌ఒలు, విఆర్‌ఎ రెవెన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రవిబాబు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి వెలుగు సిబ్బంది నివాళి



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక మండల సమైక్య కేంద్రం నందు శుక్రవారం భారతరత్న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వెలుగు సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెలుగు సీసీలు మాట్లాడుతూ భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగంలో బడుగు, బలహీన, దళిత పేద వర్గాల ప్రజలమే రిజర్వేషన్లు ఏర్పాటు చేసి పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. అలాగే సమాజంలోనే మహిళలు కూడా వారి ఎదుగుదల ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీసిలు నాటారు వెంకట్రావు, కసుకుర్తి శ్రీను, కోటేశ్వరి, కవిత, ద్రాక్షాయిని, వెలుగు కార్యాలయం సిబ్బంది లతా, పలువురు విఓఏలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళి



కొండేపి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని పెరిదేపి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గంటేనపల్లి రాంబాబు, గంటేనపల్లి భాను ప్రకాష్, బడుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో జిల్లా కలెక్టర్



చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని చీరాల మండలం గవినివారిపాలెంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి శుక్రవారం ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజల నుంచి సమస్యల అర్జీలు స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శతాబ్దం నాటి రెవెన్యూ రికార్డులను ఆయన పరిశీలించారు. రెవెన్యూ రికార్డులు కొన్ని పాతగిల్లడంతో జీతం తీసుకుంటున్నందుకైనా బాధ్యతతో పనిచేయండి అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గవినివారిపాలెంలోని 25 వేల ఎకరాలకు సంబంధించిన రికార్డులు స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో భద్రంగా ఉంచాలన్నారు. వెలకట్టలేని దస్త్రాలకు భద్రత ఉండాలని చెప్పారు. అనంతరం గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలు సరిగా లేకపోవడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల భూ సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని కలెక్టర్ చెప్పారు. వీఆర్వోలు బాధ్యత లేకుండా పనిచేయడంతోనే భూ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. వీఆర్వోలు సక్రమంగా, క్రమశిక్షణతో పని చేస్తే ఎవరికి సమస్యలు ఉండవన్నారు. వీఆర్వోలు నిక్కచ్చిగా పనిచేస్తే భూముల వివరాలు ఎప్పటికప్పుడు రెవిన్యూ రికార్డులలో నమోదవుతాయన్నారు. మా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుందన్నారు. భూ సమస్యలతో ప్రజలు బాధపడుతున్నట్టు గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, చీరాల ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం, ఎమ్మార్వో గోపికృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## జగన్‌ను కలిసిన అన్నా రాంబాబు, తనయుడు కృష్ణచైతన్య



మార్కాపురం, మేజర్‌న్యూస్: తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, వారి తనయుడు అన్నా కృష్ణ చైతన్య శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగాతాజా రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గ పరిధిలోని పార్టీ పటిష్టత, తదితర అంశాలపై జగనన్నకు వివరించారు.

## కోటయ్య వృద్ధాశ్రమానికి శంభుప్రియా సేవాసమితి చేయూత



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని కోటయ్య అనాధ వృద్ధ శరణాలయానికి గుంటూరుకు చెందిన శంభుప్రియా సేవాసమితి చేయూత అందించింది. శుక్రవారం భారీగా నిత్యావసర సరుకులు, కూరగాయలు, దుస్తులు, దుప్పట్లు ఇతర వస్తువులు వృద్ధాశ్రమానికి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ గుంటూరులో అనేక ఆశ్రమాలు ఉన్నప్పటికీ వృద్ధులకు అందజేస్తున్న నిస్వార్థ సేవను గుర్తించి 15 ఏళ్లగా చీరాల కోటయ్య ఆశ్రమానికి సంస్థ తరుపున సాయం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కన్నయ్య, సుగుణ, శ్రీవైష్ణవి, మౌనిషాసీత, గాయత్రి, సరస్వతీదేవి, సీతారత్నం, వేదవతి, మార్కండేయులు, రేణుకాదేవి, రాజేశ్వరి పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను జెడి పరిశీలన



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు శుక్రవారం కొమరోలు సందర్శించిన సందర్భంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలం మొత్తం మీద కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటల వివరాలను రైతులను నమోదు చేసుకుని పై అధికారుల సూచనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ఏడిఏ బాలాజీ నాయక్, స్థానిక మండల వ్యవసాయ అధికారి రాజ్యశ్రీ, సహాయ అధికారి మహబూబ్ బాషా, వ్యవసాయ సహాయకులు శిరీష, శివరామ్, రైతులు పాల్గొన్నారు.

## నూతన బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో నూతనంగా 6 బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్, పచ్చ జెండా ఊపి నూతన బస్సు సర్వీసులను ప్రారంభించారు. నూతన బస్సు సర్వీసులు తిరుపతికి 2, విజయవాడకు 4 బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు ఆర్టీసీ డి.ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డి.ఎం చంద్రశేఖర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 20 అర్జీలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్టు మండల తాసిల్దార్ బి.జనార్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులు నోడల్ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాల్లో ఉన్న రైతులు తమ పొలాలను ఆన్లైన్లో ఎక్కించుకోవడం పేరు మార్పిడి చేసుకోవడం తప్పులు ఏమైనా ఉంటే సరిదిద్దుకోవచ్చని లాంటి పై గ్రామాల గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ గ్రామంలో 20 అర్జీలు వచ్చినాయని త్వరలో ఈ అర్జీలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వై బాబురావు, సర్వేల్లో మాలాద్రి, విఆర్ఓ చైతన్య, పంచాయతీ కార్యదర్శి కిషోర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీ సర్పంచ్ పాలేటి వెంకటరత్నం, గ్రామ టిడిపి నాయకుడు నరాల సోమయ్య పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహనేత, భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రిజర్వేషన్ల ప్రదాత డా.బిఆర్.అంబేద్కర్ 68 వర్ధంతిని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంగుంట్ల ప్రసాద్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుల్లలచెరువు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వసంతరావు నాయక్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కందుల వెంకటయ్య ఏఓ మరియదాసు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయం కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, బడిపాటి ఆంజనేయులు, వీరదాసు సుబ్బయ్య, ఆరేవుల ఏసుబాబు, బడిపాటి దేవదాసు, ఆరేవుల ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల రికార్డులను డిఎల్‌పిఓ స్వాధీనం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తూమాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గత ప్రభుత్వంలో పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు కలిసి నిధులు గోలుమాలు చేసినట్టు ఆ గ్రామ మాజీ సర్పంచ్ కనపర్తి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు శుక్రవారం కనిగిరి డిఎల్పిఓ శోభన్ బాబు తూమాడు గ్రామపంచాయతీ కార్యాలయం వెళ్లి అక్కడ పంచాయితీ కార్యదర్శుల పిలిపించి వారి వద్ద నుంచి రికార్డులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. రెండు రోజుల్లో నివేదికను జిల్లా కలెక్టర్‌కు తయారు చేసి పంపిస్తామని డిఎల్పిఓ శోభన్ బాబు విలేకరులకు తెలిపారు. వీరి వెంట ఈవోఆర్‌డి ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## హెూంగార్డుల సేవలు మరువలేనివి

పొదిలి, మేజర్‌న్యూస్: పోలీస్ శాఖలో హెూంగార్డుల సేవలు మరువలేనివని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. హెూంగార్డుల 62వ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం ఒంగోలు పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో నిర్వహించారు. హెూంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆధ్వర్యంలో పోలీస్ పేరెడ్ లో ప్లాటున్ కమాండర్ గా వ్యవహరిస్తూ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు జిల్లా ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా పొదిలి పోలీస్ స్టేషన్‌లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న రమణయ్య ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రం అందుకోవడం తనకు ఎంతోగానో సంతోషంగా ఉందని సమాజ సేవలో నీతి నిజాయితీ అంకితభావంతో అహర్నిశలు పనిచేసి అదే స్ఫూర్తితో భవిష్యత్తులో మెరుగ్గా పనిచేస్తానని హెూంగార్డ్ రమణయ్య తెలిపారు.



## రెవెన్యూ సదస్సుకు 15 అర్జీలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బద్దిపూడి గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో రైతుల నుంచి 15 అర్జీలు వచ్చాయని మండల తహశీల్దార్ వి.లావణ్య శుక్రవారం తెలిపారు. అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ పాల్గొన్నారు.

## ఘనంగా రామానుజులరెడ్డి జన్మదిన వేడుకలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజులరెడ్డి జన్మదిన వేడుకలు స్వగ్రామమైన మార్కాపురం మండలంలోని దరిమడుగు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ పోల్ మానేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం తన మేధస్సుతో రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని ఆయన అడుగుజాడలే అందరికీ ఆదర్శమని ఆయన రచించిన రాజ్యాంగం ఎంతో పవిత్రమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## కొనసాగుతున్న అభివృద్ధి పనులు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని పాత మాగులూరు గ్రామంలో సుమారు 20 లక్షల తో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ జిరా విజయబాబు తెలిపారు. స్థానిక టిడిపి నాయ కులు అట్లా చిన్న వెంకటరెడ్డి, విద్యుత్‌శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి నట్లు ఆయన తెలిపారు గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన వాటర్ ప్లాంట్ ను తిరిగి పునరుద్ధరించి గ్రామంలో త్రాగునీటి సమస్యను తీర్చామని హిందూ ఎలిమెంటరీ స్కూల్లో మురికి నీరు నిలబడుతుండగ మట్టితోలి చదువు చేసి సమస్యను పరిష్కరించామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్



పొదిలి, మేజర్‌న్యూస్: అమరావతిలోని తాడేపల్లి కేంద్ర కార్యాల యంలో మాజీ సిఎం వై యస్ జగన్మోహన్ రెడ్డి నీ వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల రాజశేఖర్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కాటూరివారి పాలెం వైఎస్ఆర్సీపీ అభిమానులు కాటూరి వెంకటరావు, మాదిరెడ్డి పాలెం కామునూరి వెంకట రావులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని ఐసీడీఎస్ పీడీ, మండల నోడల్ అధికారి ఎం.మాధురి పేర్కొన్నారు. మండలం కేంద్రం తాళ్లూరు లో రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సు (ఆర్ఎస్)ను ప్రారంభించారు. పలు సమస్యలపై 16 అర్జీలు అందజేశారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలో తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. తహశీల్దార్ కె.సంజీవరావు మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలు పరిష్కారానికి త్వరగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యిడమకంటి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, డిప్యూటీ తహసీల్దార్ ఇమ్మనేయులు రాజు, అర్ఐ అనూష, మండల సర్వేయర్ యన్నాబత్తిన శ్రీనివాసరావు, వీఆర్వోలు నాగలక్ష్మి, చంద్ర శేఖర్ రావు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ రక్తదాన శిబిరానికి విశేష స్పందన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రక్తం చేయడం వలన ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను కాపాడు కోవచ్చునని ఎంఆర్‌పిఎస్ నగర అధ్యక్షులు గుంటూరు ప్రభుదాస్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ భవన్ నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం దానం చేశారు. జాతీయ అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ ఆదేశాలు అనుగుణంగా అంబేద్కర్ వర్ధంతి నాడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కూడా చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మీ నాయర్, రిమ్స్ వైద్య బృందం పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు పరిష్కారం: ఎమ్మెల్యే కందుల



పొదిలి, మేజర్‌న్యూస్: రెవిన్యూ గ్రామ సదస్సు ద్వారా భూ సమస్యలను సులువుగా పరిష్కరించు కోవచ్చని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మల్లవరం సచివాలయం ఆవరణలో మాజీ సర్పంచులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మల్లారపు వెంకటరావు ఆధ్వర్యంలోగ్రామ రెవిన్యూ సదస్సు జరిగింది. ఎమ్మెల్యేకు పూలమాలు వేసి శాలువలు కప్పి తొలుత ఘన స్వాగతం పలికారు. ముఖ్య అతిధిగా పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన ల్యాండ్ టైటిలింగులో ఎన్నో తప్పులు ఉన్నాయని, అందుకే ఈ ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. మీ ఆస్తులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వివిధ సమస్యలపై రైతులు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలోనోడల్ అధికారి రాజశేఖర్, స్పెషల్ ఆఫీసర్ విద్యాసాగర్, డిప్యూటీ తాసిల్దార్ షేక్ సాజిదా, ఎంపీడీవో శోభన్ బాబు, ఏవో జైను లాబ్దిన్, టిడిపి మండల,పట్టణ కన్వీనర్లు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా కుద్దూస్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి ఎలమంద, నాయకులు బెల్లంకొండ శ్రీనివాసరావు, సామంతపూడి నాగేశ్వరావు, తానికొండ వెంకట్రావు, ముల్లా బుచ్చిబాబు, ముల్లా రబ్బాని, సర్పంచి వెంకటేశ్వర్లు ఆవులూరి కోటప్పనాయుడు పోపూరి నరేష్ రామపురం కొండలు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో ఉడుముల సుధాకర్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: తమిళనాడులోని తిరునెల్వేలి లో కాబోయే వధూవరులను కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి, తెలంగాణ మంత్రి సీతక్కలు శుక్రవారం ఆశీర్వదించారు. ఈయనతో పాటు ఆయన సతీమణి మాజీ ఎంపీపీ ఉడుముల నారాయణమ్మ, సోదరుడు రామానాయుడు దంపతులు ఉన్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి సామాజిక వైద్యశాలలో సుమారు 20 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన రక్త నిల్వ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, స్థానిక శాసన సభ్యులు బి. ఎన్ విజయకుమార్ తో కలసి ప్రారంభించి రక్త నిల్వ కేంద్రంలో ఏర్పాటుచేసిన మూడు భారీ రిఫ్రి జోరేటర్లు, ఇంక్యుబేటర్, ఆటోక్లేవ్ పరికరాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వైద్యాదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డా. సూరి బాబు, ఎపిఎంఎస్ఐడిసి ఈఈ విజయభాస్కర్, ఆసుపత్రి పర్యవేక్షకులు డా. వేణుగోపాల్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించి అణగారిన వర్గాల ఆర్థిక సామాజిక సాధికారత కోసం తన జీవితం చివరి వరకు పోరాటం చేసిన యోధులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, రాయపాటి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీనివాసరావు, షేక్ రఫీ, కూనం నరేంద్ర, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీనివాసరావు, నత్తా తిరుమలరావు, ముప్పవరపు వేణు, గుమ్మా శివ, సుదర్శి శ్యామ్, పాలేటి కోటేశ్వరరావు, గుల్ల సుధాకర్, కామినేని అశోక్, మంగపాటి వెంకటేశ్వర్లు, బద్దిపూడి శిఖామణి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

**కందుకూరు రూరల్‌లో...**



భారతరత్న,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కందుకూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జరిగినటు వంటి వర్ధంతి కార్యక్రమంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మానికి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రేణమాల అయ్యన్న అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బిల్లా.రమణయ్య,నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లూరు కోటేశ్వరావు, రావులకొల్లు బ్రహ్మానందం,షేక్ రహీమ్, షేక్ రిజ్వాన్, తలారి ప్రసన్నకుమారి,న్యాయవాది ముప్పవరపు కిషోర్, గణేశం గంగిరెడ్డి, పాశం కొండయ్య, పల్నాటి. చెన్నయ్య, ఉచ్చులూరి రవీంద్ర, కూరపాటి వెంకట్రా మిరెడ్డి, జంగిలి ఇశ్రాయేలు, గల్లా వెంకటేశ్వర్లు, తన్నీరు.ధరణి, షేక్ అబ్దుల్‌కలాం, ఆలూరి సుందర్రావు, నక్కా విజయకుమార్, గొర్రె పాటి శ్రీనివాసులు,శ్రీరామ కుమారస్వామి, కొచ్చర్ల మాల్యాద్రి, తాడికొండ వెంకట్రావు, అప్పనబోయిన శివకృష్ణ, సిహెచ్.వెంకటేశ్వర్లు, వడ్డిముక్కల సురేష్, ద్రోణాదుల.మణిబాబు,జంగిలి ప్రభుదేవా, చనమాల కోటేశ్వరరావు, దేవరకొండశరత్,ప్రసన్నకుమార్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

**దర్శిలో...**

దర్శి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో ఉన్న భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్68వ వర్ధంతి సభ రాచపూడి మోషే అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా దర్శి ఎంపీపీ గోళ్లపాటి. సుధారాణి మాట్లాడారు. రాష్ట్రదళిత సేన దర్శినియోజకవర్గప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే కేంద్ర ప్రభుత్వం నూతనంగా పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ గంధం ఇర్మియా, కోర్నేలు, వై వి రెడ్డి, గోళ్ళపాటి అచ్చయ్య, భవిత కేంద్రం టీచర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే గ్రామ సభలు

దర్శి మేజర్ న్యూస్. ప్రజా సమస్యలు పరిష్కారం నకు ప్రభుత్వం రెవిన్యూ సదస్సు లను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలం లోని బండి వెలిగండ్ల లో శుక్రవారం రెవిన్యూ సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో భూ తగదాలు, రీ సర్వే లో జరిగిన అవకతవకలు కు పరిష్కరించునున్నాట్లు తెలిపారు. గ్రామ సభలు ద్వారా భూ సమస్యలు పరిష్కరించాదేమీ లక్ష్యంగా 45 రోజులు లో భూ సమస్యలు పరిష్కారం పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఏమైనా ఉంటే సదస్సులో వినతిపత్రం అందచేయాలని కోరారు. వినతిపత్రం అందచేసిన అర్జీ దారులు రసీదు పొందాలని కోరారు. రెవిన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.









# డా. బీఆర్ అంబేద్కర్ బాటలో నడుద్దాం

**ఒంగోలులో ఘనంగా 68వ వర్ధంతి వేడుకలు ఘన నివాళులర్పించిన రాజకీయ నేతలు, అధికారులు, దళిత, ప్రజా సంఘాలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చూపిన మాటలో నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలులో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీలు, ప్రభుత్వ అధికారులు, దళిత, ప్రజా సంఘాల నేతలు అంబేద్కర్ విగ్రహాలు, చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**జడ బాలనాగేంద్రం ఆధ్వర్యంలో...**

ఒంగోలులోని లాయర్ పేటలో డొక్కా సీతమ్మ అన్న దాన కేంద్రంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన జిల్లా ప్రచార కమిటి కో ఆర్డినేటర్ జడ బాలనాగేంద్ర యాదవ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటయ్య, కోటా సుధాకర్‌బాబు, కరేటి కిరణ్ కుమార్, పసుమర్తి మోజేష్, పమిడి వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

**దళిత, మాల సంఘాలు, మాల ఉద్యోగులు ఆధ్వర్యంలో....**

దళిత సంఘాలు, బిఎస్ఎన్ఎల్, ఎలక్ట్రికల్ మాల ఉద్యోగుల ఆధ్వర్యంలో ప్రపంచ ప్రధమ మేధావి భారత ప్రజల ఆశాజ్యోతి, నవభారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా బీఎస్ఎన్ఎల్ ఆఫీస్‌లో వున్న అంబేద్కర్ విగ్రహము దగ్గర సభ నిర్వహించారు. పూలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర, దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు, అంబేద్కర్ ఆశయ సమాజ్ జాతీయ అధ్యక్షులు దండేల కృష్ణ, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి శివాజి, గిరిజన బహుజన రాష్ట్ర అధ్యక్షులు గంటా సబ్బారావు, సీనియర్ రాజకీయ నాయకులు ఎద్దు శశి కాంత్ భూషణ్, మాల మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమూరి ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

**రాజ్యాధికార పోరుమాని, రిజర్వేషన్ల చీలిక పోరు చేస్తున్న దళితులు: నీలం**

దళితులు రాజ్యాదికార పోరు మరచి పోయి రిజర్వేషన్ వర్గీకరణ పోరులో మునిగి పోయారని దళిత హక్కుల పరిక్షణ అధ్యక్షుడు నీలం నాగేంద్ర ఆవేదన చెందారు. వేలాది ఏండ్లుగా కొనసాగుతున్న మనుస్మృతి అంటలని కులాలకు మానవ హక్కులు కల్పిస్తూ భారతదేశ రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టిన మహాత్ముడు అంబేద్కర్ అన్నారు. భారతదేశంలోని మహిళలందరికీ ఆస్తి హక్కు విద్య హక్కు ను ఉండాలని పార్లిమెంట్ హిందూ కోడ్ బిల్లు ప్రవేశ పెట్టిన మహిళ విమోచకుడు అంబేద్కర్ అన్నారు. నీలం పాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన 68వ వర్ధంతి కార్యక్రమంలో గిరిజన నాయకులు గంటా సుబ్బారావు మరియు మాల మహానాడు నాయకులు దార అంజయ్య, దేవరపల్లి రమణయ్య, ఏలూరి శ్రీనివాసరావు, కసుగుర్తి ప్రసాద్, కాకుమార్ రవి తదితరులు ఉన్నారు.

**మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో....**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఒంగోలులోని రావి ఆంజనేయులు రోడ్‌లో గల గుడ్ న్యూస్ అంధుల పాఠశాలలోని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి.ఎస్ నాయకులు గద్దె త్యాగరాజు, మంద సుధాకర్, కొలకలూరి. బాలాజీ, తేళ్ల జయ రాజ్, కె.విజయ్ కుమార్, పాటిబండ్ల రాజశేఖర్, బండారు.సురేష్,ఏసొబు తదితరులు పాల్గొన్నారు.

**బిటిఏ ఆధ్వర్యంలో....**

భారతరత్న నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ తరపున ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పారాబత్తిన జాలరామయ్య, రాష్ట్ర కార్యదర్శి పాలేటి సువర్ణ బాబు, జిల్లా నాయకులు జగన్నాథం ప్రసాదరావు, కర్ర దేవా సహాయం, మిరియాల వెలుగొండయ్య, కొండమూరి కొండల రాయుడు, నూక తోటి కుమార్ స్వామి, కొప్పోలు కిషోర్, నన్నేసాని భాస్కరరావు, పల్లె తిరుపతి స్వామి, గాలిమోటు భాస్కరరావు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

**కెవిపిఎస్ ఆధ్వర్యంలో....**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఒంగోలులోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయం ఎల్‌బిజి భవన్‌లో జిల్లా ఉపాధ్యక్షులు వేశపోగు మోజేష్ అధ్యక్షతన నివాళి కార్యక్రమం జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి కె.వి.పి.ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు సీనియర్ నాయకులు దిడ్ల నారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. జరిగింది. అనంతరం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల కోటయ్య, కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కాలే మల్లికార్జునరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్ వీరాస్వామి, సయ్యద్ హుస్సేన్ దాసు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించాలి - ద్రావిడ దేశం కృష్ణారావు**

శుక్రవారం నాడు ఒంగోలులో వివిధ బీసీ సంఘాలు ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమంలో జై శ్రీకృష్ణ బీసీ సమితి వ్యవస్థాపకులు ద్రావిడ దేశం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మిర్యాలపాలెంలో ఉన్న అంబేద్కర్ శిలా విగ్రహానికి కృష్ణారావు పూలమాలతో అలంకరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యాదవ జేఏసీ అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్, కాటమరాజు విగ్రహ ఫౌండర్ మల్లెబోయిన రాజు యాదవ్, టీడీపీ నాయకులు బోడా రామకృష్ణ యాదవ్, జై శ్రీకృష్ణ బీసీ సమితి కార్యకర్తలు బొజ్జా నరసింహారావు యాదవ్, చల్లా శ్రీనివాసరావు యాదవ్, గుమ్మా భాస్కరరావు యాదవ్, బొజ్జా నరసింహారావు, నాయి బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఏకేయూలో ఆంధ్రకేసరి యూనివర్శిటీలో....**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి మాత్రమే కాకుండా అణగారిన వర్గాల ప్రజల ఆపద్బాంధవుడు అని ఆంధ్రకేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సెమినార్ హాల్ నందు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్ విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆద్వర్యంలో జరిగిన డాక్టర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, బహుముఖ ప్రజ్ఞాశాలి,మేధావి మాత్రమే కాకుండా ధైర్యశాలి కూడా అని పుస్తకంలో ఉన్న సమాచారాన్ని నేరుగా ఆకళింపు చేసుకుని తాను సముపార్జించిన ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ఏ.కే.యూ సిడిసి డీన్ ప్రొఫెసర్ సోమ శేఖర, వి.సి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, సిడిసి డీన్ ప్రొఫెసర్ సోమ శేఖర,ఎంబిఏ విభాగం హెచ్.ఓ.డి డాక్టర్ బి పద్మజ, ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ తో పాటుగా పలువురు అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.చివరగా ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# రెవిన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్:మండల పరిధిలోని హాజీపురం గ్రామంలో మండల తహసీల్దార్ బి.దిలీప్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని రైతులు వాటిని వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో రైతులను భూదందాలతో ఇబ్బందులు పెట్టిందని వాటి సమస్యలను పరిష్కరించేందుకు మన జాతీయ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సదస్సుల ద్వారా కుల మత ప్రాంతా పార్టీలకతీతంగా భూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే రైతులు తమ వద్ద ఉన్న పత్రాలను అధికారులకు అందజేసి సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవ వర్ధన్ రెడ్డి జనసేన పార్టీ నాయకులు వరికూటి నాగరాజు, కనిగిరి ఎస్సై శ్రీరామ్, మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గాయం తిరుపతిరెడ్డి, మురాహరి నరసయ్య, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, హాజీపురం సర్పంచ్ సుబ్బలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ కొంగలవీటి కేశవ కిషోర్ కుమార్ రెడ్డి, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, కుందురు నారాయణరెడ్డి, శ్యామల చిన్న వెంకటేశ్వర్లు, తాతపూడి బుజ్జి సాని కొమ్ము గాయం సుబ్బారెడ్డి, ఉసైల బెంజి వెంకటేశ్వర్‌రెడ్డి, గాయం కృష్ణారెడ్డి, కూరాకు బాలనారాయణ యాదవ్, బలసాని కోటయ్య, మాసెపొగు ఎర్రయ్య, యలనాటి చిన్న కోటయ్య, గుమ్మ కొండయ్య, పెంచికల రామకృష్ణ, ఆకుపాటి శ్రీను, మురాహరి శ్రీను తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ అంబేద్కర్‌కి టిడిపి శ్రేణులు ఘన నివాళి



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడియాల రఘుబాబు లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతజాతి గర్వించదగ్గ మహా నాయకుల్లో అంబేద్కర్ ప్రథమ స్థానంలో ఉంటారని, ఆయన మనకు, బడుగు బలహీన వర్గాలకు మరియు మన అభివృద్ధి కొరకు, రాజ్యాంగాన్ని నిర్మించి ఇచ్చిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆ రాజ్యాంగ ఫలాలను ప్రస్తుతం మనం అనుభవిస్తున్నామని అందువలన ప్రతి ఒక్కరు ఆయనను మన హృదయాలలో శాశ్వతంగా నిలుపుకోవాలని, ఆయన బాటలో నడుచుకొనే అవసరం ఉందని పేర్కొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నట్టే సుబ్బారావు ఇంకా పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఏఆర్ నూతన డిఎస్పీ శ్రీనివాసరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సాధారణ బదిలీలో భాగంగా కర్నూల్ ఎఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎఆర్ డిఎస్పీ ఎఆర్ విభాగంలో రిపోర్ట్ చేస్తుకున్న తదుపరి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో ప్రకాశం జిల్లా ఎఆర్ విభాగంలో ఆర్ఐగా విధులు నిర్వహించారు.

## మాదిగ యువకుని బలవన్మరణం కేసును ఎస్సీ ఎస్టీ యాక్ట్‌గా మార్చాలి

**- ఎస్ఐ వేమనతో నీలం నాగేంద్రం -**



పొదిలి, ఒంగోలు, మేజర్‌న్యూస్ : పది నెలల క్రితం పొదిలిలో ఇతర కులాలచే వేధించబడి మాగులూరి రవి అనే మాదిగ యువకుని బలవన్మరణం కేసులో చార్జీ చిట్ వేయాలని దళిత హక్కుల పరిక్షణ అధ్యకులు నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం హతుడు మాగులూరి రవి భార్య సలోమీ, బంధువులతో కలిసి పొదిలి పోలీసు స్టేషన్లోలో ఎస్ఐ వేమనతో కలిసి మాట్లాడారు. ఈ సవతరం ఫిబ్రవరి 7వ తేదీన పొదిలి టైలర్స్ కాలనీ లో మాగులూరు రవి అనే మాదిగ యువకుడు బి.సి కులానికి చెందిన ఒక మహిళతో అక్రమ సంబంధ వేధింపులకు మాధవి అనే మహిళ ఇంట్లో ఊరు వేసుకొని బలవన్మరణం చెందాడన్నారు. ఈ ఘటన ప్రిబ్రవరి 7వ తేదీన జరుగగా పొదిలి పోలీసు వారు క్రైమ్ నెం 35/2024 అనుమానస్ప కేసుగా నమోదు చేసారన్నారు. ఈ కేసులో ఎస్సీ ఎస్టీ యాక్ట్ వేయడానికి లీగల్ ఒపీనియన్ అవసరం లేదని అవగాహన ఉంటే చాలు అని సోమవారం నాటికి ఈ కేస్ పై శాల్ షీట్ ఫైల్ చేయాలని దళిత నేత నీలం నాగేంద్ర పొదిలి ఎస్ఐ వేమనను డిమాండ్ చేశారు. ఎస్ఐను కలిసి మాట్లాడిన వారిలో మామూలు రవి బంధువులతో పాటు గిరిజన నాయకుడు గంట సుబ్బారావు మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి,దళిత నాయకుడు మాలపోలు శాంతకుమార్ పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల వైయస్సార్సీపి మండల అధ్యక్షులు మండవ అప్పారావు ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, మండవ అప్పారావులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతజాతి గర్వించదగ్గ మహా నాయకుల్లో అంబేద్కర్ నిలుస్తారని, ఆయన మనకు రాజ్యాంగాన్ని నిర్మించి ఇచ్చిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆ రాజ్యాంగ ఫలాలను ప్రస్తుతం మనం అనుభవిస్తున్నామని అందువలన ప్రతి ఒక్కరు ఆయనను గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాకా కోటిరెడ్డి ,మరో కార్యదర్శి మేకల కృష్ణారెడ్డి ,మద్దా లక్ష్మీనారాయణ, సింగయ్య, బొమ్మల రామాంజనేయులు పైనం ప్రభాకర్ ,దుడ్డు వినోద్, అన్వేష్, రజిని సంధ్య ,మస్తానమ్మ ఇంకా పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంప చెట్లను తొలగించడానికి శంకుస్థాపన



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలోని చెరువు కట్టపై ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించడానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నాళ్ళనుండో చెరువు కట్టపై కంపచెట్లతో నెలకు 10 లేక 15 యాక్సిడెంట్లు జరుగుతున్నాయని కంపచెట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని త్వరలోనే చెరువు కట్టను ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ - పాల వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

సంతమాగులూరు మేజర్ న్యూస్ : మండలంలోని కొమ్మలపాడు గ్రామం వద్ద శుక్రవారం రాత్రి ట్రాక్టర్ పాల వాహనం ఢీకొనగా ట్రాక్టర్ ముందుభాగం తీవ్రంగ దెబ్బతినగా ట్రాక్టర్ నడుపుతున్న కాలేషా గారి కరిముల్లా కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుల్ని వైద్య నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.





## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలోని ఒంగోలు బస్టాండు సెంటర్లో డాక్టర్ బాబాసాహెబ్ భీమారావు అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి దళిత బహుజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాలగురయ్య, సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, ప్రముఖ న్యాయవాది ఎర్రజాల బాల నారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాప బత్తిన నారయ్య, మాలల ఐక్యవేదిక నాయకులు శాంతరాజు, బిటిఏ నాయకులు టిఏ ప్రతాప్, వెంగయ్య, దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, నూర్‌బాషా సంఘం నాయకులు భారీమం, చెరుకూరి చిన్నకాశయ్య, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు కొటికల బాల బాదర్ల, కోటపాటి రమణ, సర్పంచులు దమ్ము వెంకటయ్య, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి దశరథ, దార కొండయ్య, మురహరి నరసయ్య మురహరి వెంకటేశ్వర్లు, పలుకూరి భాస్కర్, జనార్ధన్, గడ్డం తిరుపతయ్య, దమ్ము శ్రీనివాసులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొండ చిన్నయ్య, రిటైర్డ్ విఆర్ఓ వెలుగొండయ్య జొన్నలగడ్డ ధర్మేందర్ జొన్నలగడ్డ పరశురాం పాపా బత్తిని కాశయ్య పాప బత్తిని ఏడుకొండలు, బొగ్గవరపు నారాయణ, టైలర్ నారాయణ, వాసు, మేధావులు పాల్గొన్నారు.

**మార్కాపురం జార్జి కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి...**

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, డీన్ అకాడమిక్ డాక్టర్ మస్తానయ్య డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మాజీ మంత్రి కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ డాక్టర్ అదిమూలపు సురేష్ తమ సందేశంలో ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజ నీతజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఎన్ఎస్ఎస్ పిఓ సురేష్ కుమార్, వేంకటేశ్వర్లు వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది తోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రమణాలవారి పాలెం గ్రామంలో మాజీ ఎంపీపీ గొల్లపాటి మోషే కుమారుని వివాహానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు టి.సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి.దేవదానం, గంగ భవాని మాజీ చైర్మన్ కే.శ్రీనివాస రావు, జీ.యోగి రెడ్డి, సర్పంచ్ మంద శ్యాంసన్, పులి ప్రసాద్ రెడ్డి తదితరులు నూతన దంపతులను ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో కొత్తపల్లె గ్రామానికి చెందిన కుక్కా నీలకంఠం కుమారుడు చి.మల్లిఖార్జున, చి.ల.సౌ శ్రావణిలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం వైయస్ జగన్మోహన్‌ని కలసిన సర్పంచులు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్:తాడేపల్లి వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా వెంకట్ రాంబాబుతో వెలిగండ్ల సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి, మంగాపురం, గని వానిపాడు సర్పంచులు బేతా ప్రకాశ్ రెడ్డి, పాలూరి లక్ష్మి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా పంచాయతీలోని రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు.

## మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలసిన ఎంపీపీ మురళీకృష్ణ, నాయకులు



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబుతోఎంపీపీ మోరబోయిన మురళీ కృష్ణ, వైయస్సార్సీపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కందుల రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కార్యదర్శి విద్యా విభాగంఏలూరు సంజీవరెడ్డి, మండల కన్వీనర్ మోర శంకర్‌రెడ్డిలు కలిసి మాజీ సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని రాజకీయ పరిస్థితుల గురించి వివరించినట్లు తెలిపారు.

## నేడు పల్లామల్లిలో జరగాల్సిన రెవెన్యూ సదస్సు రద్దు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం లోని  పల్లామల్లి గ్రామంలో 7వ తేదీ జరగవలసిన రెవిన్యూ సదస్సు రద్దు చేయడం జరిగిందని, పల్లామల్లి హై స్కూల్ నందు మెగా పేరంట్స్ డే ప్రోగ్రాం 7వ తేదీ ఉన్నందున రెవెన్యూ సదస్సు రద్దు చేయడం జరిగిందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు.